RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



హైదరాబాద్ 9 డిసెంబర్ 2025 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:159

# చైనా,జపాన్,జర్మని,దక్షిణకొరియా,సింగపూర్ దేశాలతో పోటీ పడాలనుకుంటున్నాం




# గ్లోబల్ సమ్మిట్‌లో రేవంత్ రెడ్డి

వార్త 3లో

## తెలంగాణ భవిష్యత్ ఇంధనం-గ్రీన్ ఎనర్జీ దిశలో ముందడుగు అంశం పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



అతిథులకు, పరిశ్రమ పెద్దలకు, ఆర్థిక భాగస్వాములకు, టెక్నాలజీ నిపుణులకు, ప్రపంచాభివృద్ధి క్రమంలో భాగస్వాములవుతున్న స్నేహితులకు స్వాగతం.... సుస్వాగతం.

"తెలంగాణకు 2047 నాటికి అత్యంత శక్తివంతంగా మార్చడం" అనే కీలకమైన చర్చకు మిమ్మల్ని ఆహ్వానించడం నాకు చాలా సంతోషంగా ఉంది.

తెలంగాణ ప్రభుత్వం ఒక దార్శనికతతో ముందుకు సాగుతోంది. వృద్ధి పథంలో మునుముందుకు సాగాలన్న లక్ష్యంతో పక్కా ప్రణాళికను రూపొందించుకుంటోంది... అందుకే "విజన్ 2047" ని నిర్దేశించుకుని అడుగులు వేస్తోంది. మా దార్శనికత వెనక స్పష్టమైన జాతీయావాద దృక్పథం, ప్రయోజనం, దృఢమైన సంకల్పం ఉన్నాయి.

దీని వెనుక మాకు ఒక స్పష్టమైన నమ్మకం ఉంది: అభివృద్ధి అందరికీ సమానంగా అందించడంతో పాటు పర్యావరణానికి మేలుచేసేదిగా సుస్థిరంగా నిలిచేది గా ఉండాలన్న మా ప్రగాఢ నమ్మకం.

మా లక్ష్యం 2047 నాటికి 3 లక్షల కోట్ల డాలర్ల (3 ట్రిలియన్) ఆర్థిక శక్తిగా ఎదగడం. భారత స్థూల జాతీయ ఉత్పత్తిలో (జీడీపీ) పదిశాతం వాటా తెలంగాణా నుంచే రావాలన్నది మా ఆశయం.

అభివృద్ధి పథంలో పురోగమించడం తో పాటు ఆ క్రమంలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములుగా మార్చుకుంటూ, పర్యావరణ వనరులను కాపాడుకుంటూ, మన భావితరాలకు చక్కటి భవిష్యత్తును అందిస్తూ బాధ్యతగా ఎదగాలన్నది మా సంకల్పం.

విద్యుత్తు అనేది మా దార్శనైక్యతలో ఓ అవిభాజ్యం భాగం. మా సంకల్పానికి అది ఒకరకంగా గుండెకాయ వంటిది.

పరిశ్రమలు రావాలన్నా, ఉద్యోగాలు పెరగాలన్నా, వ్యవసాయం అభివృద్ధి చెందాలన్నా, జీవితం బాగుండాలన్నా విద్యుత్తు చాలా ముఖ్యం.

అందుకే మేము విద్యుత్తు కు సంబంధించిన పరిణామ క్రమం, పర్యావరణ హిత ఇంధనం అన్న విషయాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ ముందుకు సాగుతున్నాం.

ఆ దిశగా ఇప్పటికే మేము కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నాం.

- వందశాతం పర్యావరణ హిత వాహనాల (స్వచ్ఛమైన రవాణా) వైపు మారుతున్నాము.

- 2030 నాటికి హైదరాబాద్‌లో భారతదేశంలోనే అతిపెద్ద 'ఎలక్ట్రిక్ బస్సుల' వ్యవస్థను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము.

- ఇప్పటికే ఉన్న 11.4 గీగావాట్ల (GW) పునరుత్పద్దాక ఇంధనానికి అదనంగా, మరో 20 గిగావాట్ల పునరుత్పద్దాక ఇంధన శక్తిని తయారు చేయాలని ప్రణాళికలు రచించాం.

దీంతో పాటు నగరాల్లో పచ్చదనం నింపి ఆహ్లాదకర వాతావరణం సృష్టించడం, అడవులు పెంచడం, కాలుష్యం లేని పరిశ్రమలు పెట్టడం మా ముఖ్యమైన ప్రణాళికలు. ఆ దిశగా ఇప్పటికే వేగంగా కదులుతున్నాం.

నిజాయతీగా చెప్పాలంటే ... ఇప్పుడు నేను ఉటంకించినవన్నీ సాధారణమైన విషయాలు కాదు. చాలా పెద్ద లక్ష్యాలు.

విద్యుత్తు రంగంలో ఇప్పటికే చాలా సాధించాం, ఇంకా చేయాల్సింది చాలా ఉంది. తెలంగాణ ఇప్పుడు 24 గంటలు కరెంట్ ఇస్తోంది. విద్యుత్తు వినియోగానికి సంబంధించి తలసరి వాడకంలో దేశంలోని అగ్ర స్థానాల్లో ఉన్నా రాష్ట్రాల్లో తెలంగాణ కూడా ఒకటి.

ఒక ప్రబుత్వనగా మేము నిర్దేశించుకున్న అభివృద్ధి లక్ష్యాలు చేరుకోవాలంటే, 2047 నాటికి చాలా ఎక్కువ విద్యుత్తు కావాలి. 2047 నాటికి 1 1.39 లక్షల మెగావాట్ల విద్యుత్తు, 780 టెరా వాట్ గంటల సరఫరాకు గాను అవసరపడుతుంది. ఇంత కరెంట్‌ను సాధారణ పద్ధతుల్లో ఇవ్వడం కుదరదు.

మనకు మరింత సౌర విద్యుత్, బ్యాటరీ నిల్వ వ్యవస్థలు, అవసరాన్ని బట్టి మారే థర్మల్ ప్లాంట్లు, బలమైన కరెంట్ గ్రిడ్లు మరియు ఆధునిక డిజిటల్ పంపిణీ వ్యవస్థలు కావాలి. వీటన్నిటికీ సరిపడా డబ్బు కావాలి.

ప్రభుత్వం స్వయంగా డబ్బు సమకూర్చడం తో పాటు, 'గ్రీన్ బాండ్లు', ప్రత్యేక లోన్లు మరియు ఇతర ప్రపంచ సంస్థల నుంచి నిధులు సమీకరించే అవకాశాలను పరిశీలిస్తాం.

అయితే, ముఖ్యంగా ఒక విషయం గుర్తుంచుకోవాలి %-% పర్యావరణ హితకర దిశగా జరిగే ఈ మార్పు ఎంత అవసరమైందో... ఆ మార్పు అంతే నాయబద్ధంగా, నైతికంగా ఉండటం కూడా అంతే అవసరం.

తెలంగాణ ప్రధానంగా బొగ్గ ఉత్పత్తి చేసే రాష్ట్రం. దేశంలో జరుగుతున్నా బొగ్గ ఉత్పత్తిలో 7 శాతం తెలంగాణ నుంచే వస్తోంది. గోదావరి నది కి ఆనుకుని ఉన్న జిల్లాల్లో బొగ్గ ప్లాంట్లు, ఫ్లై యాష్ పరిశ్రమలు, బొగ్గ ఆధారిత ఎంఎస్ఎంఈ లు ఉన్నాయి. పర్యావరణ హితకర ఇంధన పరిణామ క్రమంలో ఈ ప్రాంత భోగోళికతను, అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలి.

ఇది మేము ఇస్తున్న వాగ్దానం...

ఏ కార్మికుడు, ఏ కుటుంబం మరియు ఏ జిల్లా ను కూడా వదిలి వేయకుండా ఈ అభివృద్ధి క్రమాన్ని సమతులంగా ముందుకు తీసుకు వెళ్లాలని మేము నిశ్చయించాం.

ఇటీవల జిల్లాల వారీగా జరిగిన పరిశోధనల ప్రకారం, ఆ బొగ్గ ప్రధానం గా ఉత్పత్తి చేస్తున్న జిల్లాల్లో టూరిజం, ఆహార శుద్ధి, బట్టల పరిశ్రమలు, సోలార్ ఉత్పత్తుల తయారీ, ఆ విడిభాగాల అమెరికా వంటి కార్యక్రమాలను పెద్దఎత్తున చేపట్టవచ్చు. ఇవి ఆ జిల్లాల భోగోళికతకు, భవిష్యత్తు అవసరాలకు అమరినట్లు సరిపోతాయి.

ఈ అభివృద్ధి పాథగమనంలో మేము అందరి ఉద్యోగాలు కాపాడుతాం, కొత్త పనులు నేర్పిస్తాం, చిన్న పరిశ్రమలకు సాయం చేస్తాం. బొగ్గ ఆధారిత జిల్లాలను పచ్చని ఆర్థిక కేంద్రాలుగా మారుస్తాం.

ఇవ్వాళ మనం ఇక్కడ సమావేశం కావడం వెనక ముఖ్య ఉద్దేశం అదే.

విద్యుత్తు పరిణామ క్రమం మంచిచెడ్డలను ఏకరవు పెట్టడానికి మనం ఇక్కడ సమావేశం కాలేదు... అందుకు అవసరమయ్యే వనరులను ఎలా సమీకరించుకోవాలి, దానిని ఆచరణాత్మకంగా ఎలా మలచాలి, సామజికంగా ఎవరికీ, ఈ ప్రాంతానికీ ఇబ్బంది కలగని రీతిలో న్యాయ బద్ధంగా పర్యావరణ హిత ఇంధన పరిణామ క్రమంలో ఎలా అడుగులు కదపాలి వంటి లోతయిన విషయాలను చర్చించడానికే మనం ఇవ్వాళ ఇక్కడ సమావేశం అయ్యాము.

మనం ప్రధానంగా అయిదు కీలకమైన ప్రశ్నలకు సమాధానాలు అన్వేషించాలని, వాటి గురించి లోతుగా చర్చించాలని మిమ్మల్ని కోరుతున్నాను.

- 2047 నాటికి తెలంగాణలో విద్యుత్తు వ్యవస్థ స్వరూప స్వభావాలు ఎలా ఉండాలి... అందరికీ అందుబాటులో, కర్బన ఉద్గారాలను దూరంగా, సువ్యవస్థితంగా ఉండాలా?

- సౌర విద్యుత్, నిల్వ, గ్రిడ్ బలోపేతం వంటి ప్రాధాన్య అంశాలను ఎలా సమన్వయము చేసుకుంటూ ముందుకు సాగాలి?

- ఈ సంకల్ప సాధనకోసం, విద్యుత్తుకు సంబందించిన సమూల మార్పుల సాధన సృజనాత్మకంగా ఎలాంటి పర్యావరణ, ఆర్థిక ఉపకరణాలను మనం అందిపుచ్చుకోవాల్సి ఉంది?

- బొగ్గ ఆధారిత జిల్లాలకు న్యాయం జరిగేలా ఎలాంటి ప్రణాళికలు రచించాలి?

- ఇవాళ మనం చర్చించుకుంటున్న ఈ ఆలోచనలను రేపటి ప్రభుత్వ విధానాలుగా, ఆచరణాత్మక ప్రణాళికలుగా మలచాలంటే ఏమి చెయ్యాలి?

మనం ఈ ప్రాధాన్యాలను గుర్తించి సరిగ్గా అమలు చేస్తే, ఒనగూరే ఫలితాలు అత్యద్భుతమైనవి.

వాతావరణాన్ని కాపాడే ఒక విద్యుత్తు వ్యవస్థ మనకు అందుబాటులోకి వస్తుంది. పరిశ్రమలకు చోదకంగా మారే, వ్యవసాయాన్ని కుంటుపడకుండా నడిపించే సువ్యవస్తిత వనరు మన సొంతమవుతుంది. అన్నింటికీ మించి ప్రజలను అభివృద్ధి బాటన నడిపి వలసలను అరికట్టే గొప్ప శక్తి తెలంగాణాకు సమకూరుతుంది.

తెలంగాణ విద్యుత్తు వ్యవస్థను సమూలంగా మార్చే ఆలోచనల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు.

ధైర్యం, ప్రణాళిక, పెట్టుబడి, సమన్వయం, సహానుభూతి ని మేళవించి మేము సరికొత్త చరిత్ర లికించడానికి సిద్ధంగా ఉన్నాం.

2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను నిర్మించడానికి మనమందరం కలిసి పనిచేద్దాం

## విశ్వవిద్యా కేంద్రంగా తెలంగాణ




## 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ సాధనలో విద్యా, వైద్య రంగాలే వెన్నముక

### రాష్ట్రంలో విద్యా రంగ అభివృద్ధిపై గ్లోబల్ సమ్మిట్‌లో జరిగిన ప్యానెల్ డిస్కషన్‌లో మంత్రి దామోదర్ రాజనర్సింహ

తెలంగాణను ప్రపంచ విద్యా కేంద్రంగా (Global Education Hub) తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. 'తెలంగాణ రైజింగ్-2047' విజన్‌లో భాగంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేర్చడంలో వైద్య, విద్యారంగాలే వెన్నముకగా నిలుస్తాయని ఆయన అన్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా 'తెలంగాణ యాజ్ ఏ గ్లోబల్ ఎడ్యుకేషన్ హబ్' అనే అంశంపై జరిగిన చర్చా వేదికలో మంత్రి ప్రసంగించారు.

బాలికా విద్యకు పెద్దపీట

బాలికా విద్య ప్రాముఖ్యతపై మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. "పేద, మధ్య తరగతి కుటుంబాల నుంచి వచ్చే అమ్మాయిలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి నర్సింగ్ వంటి వృత్తి విద్యా కోర్సులు ఎంతో దోహదపడతాయి. వారి కలలను సాకారం చేసేందుకే తెలంగాణ ప్రభుత్వం గతేడాది కొత్తగా 16 నర్సింగ్ కళాశాలలను ప్రారంభించింది. కేవలం డిగ్రీలు ఇవ్వడమే కాదు, అంతర్జాతీయ స్థాయిలో వారికి ఉద్యోగాలు కల్పించడమే మా లక్ష్యం. ఇందుకోసం నర్సింగ్ విద్యార్థులకు జర్మన్, జపనీస్, ఇంగ్లిష్ భాషల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. తద్వారా మన ఆడబిడ్డలు విదేశాల్లోనూ రాణించేలా తీర్చిదిద్దుతున్నాం," అని మంత్రి దామోదర రాజనర్సింహ వివరించారు.

నైపుణ్యంతో కూడిన విద్యే అసలైన ఆస్తి అని, సామాన్యుడి ఆశయ సాధనకు విద్యే ప్రధాన ఆయుధమని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుత ప్రపంచంలో కేవలం పుస్తక జ్ఞానం ఉంటే సరిపోదని, నైపుణ్యాభివృద్ధి, ఎంటర్ప్రెన్యూర్ షిప్ మిళితమైన విద్య అవసరమని తెలిపారు. అందరికీ అందుబాటులో నాణ్యమైన విద్యను అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు.

విద్యా రంగంలో తెలంగాణ హవా

"రాష్ట్రంలో ప్రస్తుతం 47 విశ్వవిద్యాలయాలు, 1,951 ఉన్నత విద్యా సంస్థలు ఉన్నాయి. దేశంలోనే అత్యధిక కళాశాల సాంద్రత కలిగిన రాష్ట్రాల్లో తెలంగాణ రెండో స్థానంలో ఉంది. గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియోలో తెలంగాణ దేశంలోని టాప్-5లో నిలిచింది." అని మంత్రి వెల్లడించారు.

కీలక సంస్కరణలు - 'యంగ్ ఇండియా' విజన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంస్కరణలను మంత్రి వివరిస్తూ.. సామాజిక అసమానతలను తొలగించి, అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' (YIIRS) ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే పరిశ్రమలకు అవసరమైన మానవ వనరుల కోసం 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ'ని నెలకొల్పామన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఆస్ట్రియాకు చెందిన ఆల్ప్లా (%ూూూూూూూ%) సంస్థతో కలిసి డ్యుయల్ అప్రెంటిస్‌షిప్ ప్రోగ్రామ్‌ను అమలు చేస్తున్నట్లు గుర్తుచేశారు.

అంతర్జాతీయ సమాజానికి పిలుపు

తెలంగాణ ప్రభుత్వం 2047 నాటికి ప్రతి పౌరుడిని నైపుణ్యవంతుడిగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తుందని, ఈ యజ్ఞంలో భాగస్వాములు కావాలని అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలకు, విద్యావేత్తలకు మంత్రి పిలుపునిచ్చారు.

తాను చదువుకుని రాజయకీయాల్లోకి వచ్చే సమయంలో కేశవరావు విద్యాశాఖ మంత్రిగా ఉండేవారని, ఇప్పుడు ఆయనతో కలిసి విద్యా రంగానికి సంబంధించిన చర్చలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.

ఈ సమావేశంలో పాల్గొన్న నిపుణులు ఇచ్చిన సూచనలను తప్పకుండా పరిగణలోకి తీసుకుంటామని మంత్రి తెలిపారు.

ప్రజాబలం

9 డిసెంబర్ 2025 మంగళవారం

# సివిల్ ఏవియేషన్ రంగానికి సరికొత్త పాఠాలు

ఏ వ్యాపారమైన సరే సప్లై డిమాండ్ సూత్రం ఆధారంగానే నడుస్తుంది డిమాండ్ అధికంగా ఉన్నప్పుడు ఆ కంపెనీ ఆర్థికంగా మరింత ఎత్తుకు ఎదుగుతుంది తన సేవలను మరింత విస్తృతం చేసుకుంటుంది వాస్తవానికి కంపెనీ బ్యాలెన్స్ షీట్ మొత్తాన్ని సప్లై డిమాండ్ సూత్రమే నిర్ధారిస్తుంది ఇలాంటి తరుణంలో సేవలను మరింత విస్తరించి ఉద్యోగులను మరింతగా పెంచి గొప్ప సంస్థగా ఎదిగాల్సిన సందర్భంలో యాజమాన్యం ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఎలా ఉంటుందో ఇండిగో సంక్షోభం కళ్ళ ముందు కనిపించేలా చేస్తోంది ముఖ్యంగా ఇండిగో యాజమాన్యం వ్యవహరించిన తీరు భారతీయ ప్రయాణికులకు నరకం చూపిస్తోంది డొమెస్టిక్ సర్వీసులు మాత్రమే కాకుండా నాన్ డొమెస్టిక్ సర్వీసులలో కూడా ఇండిగో యాజమాన్యం ఇష్టానుసారంగా వ్యవహరించడంతో అంతర్జాతీయ ప్రయాణికులు కూడా నరకం చూస్తున్నారు.ఇండిగో సంక్షోభం సివిల్ ఏవియేషన్ రంగానికి సరికొత్త పాఠాలు చెబుతోంది అంతేకాదు ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరిస్తే ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో తేట తెల్లం చేస్తోంది ఇండిగోలో తలెత్తిన సంక్షోభాన్ని సరిగ్గా 30 సంవత్సరాల క్రితమే ఊహించారు చదువుతుంటే ఆశ్చర్యంగా అనిపించినప్పటికీ ఇది ముమ్మాటికి నిజం. సరిగ్గా 30 సంవత్సరాల క్రితం ఓ కామెడీ వీడియో ప్రస్తుత ఇండిగో సంక్షోభాన్ని కళ్ళ ముందు ఉంచుతోంది.1995లో ఫుల్ టెన్షన్ టీవీ షోలో ఎస్ ఓ ఎస్ ఎయిర్ లైన్స్ ఎపిసోడ్ ప్రసారమైంది. ఆ ఎపిసోడ్లో విమానాశ్రయంలో సిబ్బంది కొరత ఉండటంతో ఒక వ్యక్తి లగేజీ నుంచి మొదలు పెడితే ఫ్లైట్ నడపడం వరకు అన్ని పనులు చేస్తాడు.. అప్పట్లో ఆ కామెడీ షో చాలామందిని నవ్వించింది. ఆ ఎపిసోడ్ అప్పట్లో చర్చకు కూడా దారితీసింది. ఇప్పుడు ఇండిగో ఎయిర్లైన్స్ లో నెలకొన్న పరిస్థితికి నాటి ఎస్ ఓ ఎస్ ఎయిర్లైన్స్ ఎపిసోడ్ నిలువుటద్దం లాగా కనిపిస్తోందని నెటిజన్లు పేర్కొంటున్నారు. సిబ్బంది కొరతతో ఒకే ఒక్క వ్యక్తి లగేజీ తీసుకురావడం, టికెట్లు ఇవ్వడం, పైలట్ అవతారం ఎత్తడం వరకు అన్ని చేయడం అప్పట్లో కామెడీగా అనిపించింది. కానీ ఇప్పుడు ఇండిగో సంక్షోభాన్ని చూస్తే భవిష్యత్తు కాలాన్ని ముందే ఊహించినట్టు అర్థమవుతోంది.. ఏది ఏమైనప్పటికీ విమానయాన రంగంలో ఇటువంటి దారుణం చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తోందని" నెటిజన్లు పేర్కొంటున్నారు.ఇండిగో సంక్షోభం వల్ల చాలామంది ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ఇండిగో సంస్థ ఇంతవరకు పూర్తిస్థాయిలో నష్ట నివారణ చర్యలు చేపట్టలేదు.. దీనికి తోడు కేంద్రం తీసుకొచ్చిన కొత్త నిబంధనకు వ్యతిరేకంగా ఇండిగో సంస్థ ఇలా నిరసన తెలిపిందని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి.ఇండిగో సంస్థ అర్థాంతరంగా విమానాలను రద్దు చేయడంతో దేశవ్యాప్తంగా కొద్దిరోజులుగా ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.. స్వయంగా కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగినప్పటికీ పరిస్థితి సద్దుమణగడానికి ఇంకా సమయం పట్టే విధంగా కనిపిస్తోంది. దీనికి తోడు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఈ వ్యవహారంపై అత్యంత సీరియస్ గా ఉంది. ఇండిగో సంస్థ అసలు కథ ఏమిటో చూడాలని విచారణకు ఆదేశించింది.ఇండిగో సంక్షోభం నేపథ్యంలో అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇండిగో సంక్షోభం చోటు చేసుకోవడానికి గుత్తాధిపత్యమే ప్రధాన కారణమని తెలుస్తోంది. ప్రస్తుతం మనదేశంలో ఏవియేషన్ రంగంలో ఇండిగో సంస్థకు 63% వాటా ఉంది. ఎయిర్ ఇండియా కు 20% వాటా ఉంది. ఇక మిగతా సంస్థలకు ఉన్న వాటా అంతంత మాత్రమే.2014లో ఇండిగో సంస్థకు 31.8%, జెట్ ఎయిర్ వేస్ సంస్థకు 21.7%, ఎయిర్ ఇండియాకు 18.4%, స్పైస్ జెట్ కు 17.4%, గో ఎయిర్ సంస్థకు 9.2% ఉండేది. ఇటీవల కేంద్రం అహ్మదాబాద్ ఘటన తర్వాత సరికొత్త నిబంధనలను అందుబాటులోకి తీసుకురావడంతో ఇండిగో సంస్థకు ఊపిరి ఆడని పరిస్థితి ఏర్పడింది. సివిల్ ఏవియేషన్ రంగంలో గుత్తాధిపత్యం ఉండడంతో ఇండిగో సంస్థ ఉన్నట్టుండి విమానాలను రద్దు చేసింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనకు తగ్గట్టుగా సిబ్బందిని నియమించుకోవడంలో ఇండిగో సంస్థ నిర్లక్ష్యం ప్రదర్శించింది. దీంతో విమానాలు రద్దయ్యాయి. సర్వీసులను నిలిచిపోవడంతో ప్రయాణికులకు విమానాశ్రయాలలో నరకం కనిపించింది. వాస్తవానికి ఈ రంగంలో గట్టి పోటీ ఉంటే ఇలా జరిగి ఉండేది కాదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.: దేశంలో ఇప్పుడు కనిపిస్తోంది విమాన సంక్షోభం. దేశీయ విమానయానంలో 60 శాతం షేరింగ్ కలిగిన ఇండిగో విమానయాన సంస్థ గుత్తాధిపత్యం, దాని వ్యక్తిగత ఇబ్బందులు తో దేశం మొత్తం బాధపడుతోంది. అలాగని ఇండిగో సంస్థను తక్కువ చేసి మాట్లాడలేం. ధర, సమయపాలన, సేవల్లో ఆ సంస్థ ముందంజలో ఉంది. దాని స్థాయికి ఇతర పౌర విమానయాన సంస్థలు చేరలేకపోతున్నాయి. అయితే ఓ ప్రైవేటు సంస్థ వ్యక్తిగత కార్యకలాపాలతో ప్రభుత్వానికి అంత సంబంధం ఉండదు. రోజువారి కార్యకలాపాలను తొంగి చూసే పరిస్థితి కూడా ఉండదు. కానీ ఇప్పుడు ఇండిగో విమాన సంక్షోభాన్ని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పై నెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా సో కాల్డ్ మేధావులు బురద జల్లేందుకు సిద్ధపడుతున్నారు.కేంద్ర ప్రభుత్వం విమాన పైలెట్ల విషయంలో ఏడాదిన్నర కిందట నిబంధనలను పెట్టింది. పౌర విమానయాన ప్రయాణికుల భద్రతకు పెద్దపీట వేస్తూ ఈ నిర్ణయం తీసుకుంది. దేశంలోనే అతిపెద్ద పౌర విమానయాన సంస్థగా ఉన్న ఇండిగో ఈ ఏడాదిన్నర కాలంలో నిర్లక్ష్యం చేసింది. సంస్థలో నెలకొన్న సంక్షోభాన్ని దాచి పెట్టింది. ఎప్పుడైతే ఇండిగో తమ సర్వీసులను నిలిపివేసిందో తక్షణం పౌర విమానయాన శాఖ మంత్రిగా ఉన్న కింజరాపు రామ్మోహన్ నాయుడు రంగంలోకి దిగారు. ప్రత్యేక వార్ రూమ్ ఏర్పాటు చేశారు. అప్పటికప్పుడు ఇండిగో పై చర్యలు తీసుకుంటే మరింత సంక్షోభానికి దారితీస్తుంది. అందుకే కింజరాపు రామ్మోహన్ నాయుడు ఇండిగో సంస్థ యాజమాన్యాలతో మాట్లాడారు. పైలెట్లకు సంబంధించి కొన్ని రకాల నిబంధనలకు మినహాయింపు ఇచ్చారు. కానీ ఇది తెలియకుండా కొంతమంది సో కాల్డ్ మేధావులు రంగంలోకి దిగి అదే పనిగా రామ్మోహన్ నాయుడు పై విమర్శలకు దిగుతున్నారు.టెలికాం రంగంలో ఎయిర్ సెల్, డొకోమో, టెలినార్, ఎంటిఎన్ఎల్, రిలయన్స్, యూనినార్ వంటి సంస్థలు ఉండేవి. ఇవన్నీ దివాలా తీయడం లేదా ఇతర కంపెనీలలో విలీనం కావడంతో ఇప్పుడు కేవలం ఎయిర్టెల్, జియో, వోడాఫోన్ వంటి సంస్థలు మాత్రమే ఉన్నాయి. ప్రభుత్వ రంగంలో బిఎస్ఎన్ఎల్ ఉంది.. బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ చాలా తక్కువ కాబట్టి ప్రైవేట్ ఆపరేటర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. అడ్డగోలుగా టారిఫ్ లు విధించి యూజర్ల జేబులు గుల్ల చేస్తున్నారు.

# తెలంగాణ వ్యవసాయ రంగానికి దిక్సూచిలా గ్లోబల్ సమ్మిట్.

## డిజిటల్ స్మార్ట్ దిశగా వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు మంత్రి తుమ్మల

....తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో RARE [ Rural Agriculture Region Economy] లో భాగంగా increasing farmers income through value chains సదస్సులో పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ ,

తెలంగాణ ప్రభుత్వం తరపున, తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు మరియు విలువ గొలుసు అభివృద్ధి ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడంపై జరిగే ఈ ముఖ్యమైన సెషన్‌కు నేను మిమ్మల్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాను.

రైతులు తెలంగాణకు వెన్నెముక, మరియు వ్యవసాయం మన జనాభాలో ఎక్కువ మందికి జీవనోపాధికి ప్రాథమిక వనరుగా కొనసాగుతోంది. మా ప్రభుత్వం ప్రతి రైతు సంక్షేమం మరియు పురోగతికి అత్యధిక ప్రాధాన్యతనిస్తుంది.

గత రెండు సంవత్సరాలలో, తెలంగాణ ప్రభుత్వం ఉచిత విద్యుత్తును మినహాయించి, రైతు సంక్షేమం మరియు వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాల కోసం లక్ష కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టింది. ఇది రైతు కుటుంబాలకు మద్దతు ఇవ్వడం మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం పట్ల మా బలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

నేడు, తెలంగాణ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ బలంగా మరియు అభివృద్ధి చెందుతోంది. తెలంగాణ వ్యవసాయం మరియు అనుబంధ ఆర్థిక వ్యవస్థ పరిమాణం దాదాపు 34.6 బిలియన్ డాలర్లు, మరియు 2047 నాటికి దీనిని 400 బిలియన్ డాలర్లకు పెంచడం మా దీర్ఘకాలిక దృష్టి, ఇది అభివృద్ధి మరియు శ్రేయస్సు యొక్క శక్తివంతమైన ఇంజిన్‌గా మారుతుంది.

మా వ్యవసాయ కార్యదర్శి శ్రీ సురేంద్ర మోహన్ గారు సూచించినట్లు , ఈ వృద్ధిని సాధించడానికి మేము స్పష్టమైన రోడ్‌మ్యాప్ మరియు రంగాలవారీ వ్యూహంతో పని చేస్తున్నాము.

ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి, మేము వీటిపై దృష్టి పెడుతున్నాము:

నీటిపారుదల మరియు హామీ ఇవ్వబడిన నీటి సరఫరా విస్తరణ,

అధిక విలువ కలిగిన పంటల వైపు పంట వైవిధ్యీకరణ,

ఆధునిక సాంకేతికతలు – డిజిటల్ వ్యవసాయం, డ్రోన్లు మరియు యాంత్రీకరణ,

మార్కెట్ లింకేజీలు మరియు ఇ-ట్రేడింగ్‌ను బలోపేతం చేయడం

ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలు మరియు విలువ జోడింపు

గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజ్ మరియు లాజిస్టిక్స్ వ్యవస్థలు,

%ఖీూూ%లు, మహిళా స్వయం సహాయక సంఘాలు , సహకార సంస్థలు మరియు వ్యవసాయ-స్టార్టప్‌లను బలోపేతం చేయడం,

సహజ వ్యవసాయం మరియు వాతావరణ-స్మార్ట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం

రైతు భరోసా, పంట-భీమా మద్దతు, వ్యవసాయ యంత్రాలకు సబ్సిడీ, ఆహార-ప్రాసెసింగ్ జోన్‌ల అభివృద్ధి మరియు %ఖీూూ%లకు శిక్షణ మద్దతు వంటి ప్రభుత్వ కార్యక్రమాలు రైతులు ఆదాయాలను పెంచడానికి, నష్టాలను తగ్గించడానికి మరియు స్థిరమైన శ్రేయస్సు వైపు వెళ్లడానికి సహాయపడతాయన్నారు.

మా లక్ష్యం స్పష్టంగా ఉంది – పొలం నుండి మార్కెట్ వరకు బలమైన, మార్కెట్ ఆధారిత విలువ గొలుసులను నిర్మించడం, సరసమైన ధరలను నిర్ధారించడం, వృధాను తగ్గించడం మరియు మరిన్ని గ్రామీణ ఉపాధిని సృష్టించడం. ప్రతి రైతు, పెద్దవారైనా లేదా చిన్నవారైనా, ఆధునిక, ప్రగతిశీల మరియు సాంకేతికత ఆధారిత వ్యవసాయం నుండి ప్రయోజనం పొందాలని మేము కోరుకుంటున్నాము.

నేటి చర్చలు తెలంగాణను బలమైన మరియు మరింత స్థితిస్థాపక వ్యవసాయ భవిష్యత్తు వైపు నడిపించే ఆచరణాత్మక మరియు వినూత్న ఆలోచనలను అందిస్తాయని నేను విశ్వసిస్తున్నాను.

తెలంగాణ రైతులకు మద్దతు ఇవ్వడంలో మీ భాగస్వామ్యం మరియు నిబద్ధతకు ధన్యవాదాలు అని తెలియ జేశారు.

ఈ సదస్సుకు ప్యానలిస్టులుగా వ్యవహరించిన డాక్టర్ ఎ. కె. సింగ్, మాజీ డిడిజి (హార్టికల్చర్), ఐసిఎఆర్

డాక్టర్ అంచ శ్రీనివాసన్, సలహాదారు, ఆసియా అభివృద్ధి బ్యాంకు

డాక్టర్ మోదడుగు విజయ్ గుప్తా, ప్రపంచ ఆహార బహుమతి గ్రహీత

డాక్టర్ జె. ఎస్. యాదవ్, ఎండి, కోసాంబ్

శ్రీ రాజేష్ సోమాని, ఎండి & సిఇఒ, ఆదిత్య బిర్లా గ్లోబల్ ట్రేడింగ్

డాక్టర్ సమరేందు మొహంతి, మాజీ హెడ్, ఐఆర్ఆర్ఐ కుమంత్రి తుమ్మల నాగేశ్వర రావు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి గారు మాట్లాడుతూ తెలంగాణానను మత్స్య సంపాదకు మార్గదర్శకంగా రూపొందించుటకు ప్రణాళికలు రచించి, పాడి, పౌల్ట్రీ, గ్రుడ్ల ఉత్పత్తులను పెంచి , 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం 3 ట్రిలియం డా లర్ల ఆర్థిక అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో రైతు కమీషన్ అధ్యక్షుడు కోదండ రెడ్డి, వ్యవసాయ, ఆర్థిక నిపుణులు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ప్రతినిధులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# మహిళా ఆధారిత అభివృద్ధి గ్లోబల్ మోడల్‌గా తెలంగాణ మంత్రి సీతక్క

## ప్రపంచ వేదికపై తెలంగాణ మహిళా శక్తి ప్రతిభను ప్రతిధ్వనింపజేసిన మంత్రి సీతక్క

## గ్లోబల్ సమ్మిట్ వేదికగా ఆకట్టుకున్న సీతక్క ప్రసంగం

## చప్పట్లతో మారుమోగిన వేదిక






తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్2025లో భాగంగా హాల్ 4లో నిర్వహించిన 'వ్యాపార రంగంలో మహిళల నాయకత్వం %– (Fostering Entrepreneurship in Women%)పానల్ డిస్కషన్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క పాల్గొని కీలక ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమానికి PR&RD ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్, %ూజుౕూ జజుూ% దివ్య దేవరాజన్, మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ అనితా రామచంద్రన్, హౌసింగ్ శాఖ ఎండి గౌతం, వికలాంగుల సాధికార శాఖ డైరెక్టర్ శైలజ హాజరయ్యారు. కార్యక్రమాన్ని %ఔజు–ఎబఎ జజుూ% సీతా పల్లచోళ మోడరేట్ చేయగా, ప్యానెలిస్టులుగా జాతీయ గ్రామీణ అభివృద్ధి మాజీ అడిషనల్ కార్యదర్శి చరణ్జిత్ సింగ్, %ూష్ట్రశీజూఅటఎ ×అఎఖు ఎఘుఎ% భారతి బాలకృష్ణన్, Pradan Integrator మధు కేతన్, %Resilience AI CEO% ఆర్. సంహిత లు ప్యానలిస్టులుగా పాల్గొని మహిళా సాధికారత లో తెలంగాణ మోడల్ గా నిలుస్తుందని ప్రశంసించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళలు ఎదిగితే దేశం ఎదుగుతుందని, మహిళలు సంపత్తిని సృష్టించగలిగితే అభివృద్ధి నిజమైన అర్థాన్ని సంతరించుకుంటుందని చెప్పారు. మహిళలు వ్యాపారాలు నడపడం ఆర్థిక వ్యవస్థకు అత్యంత స్థిరత్వాన్ని ఇస్తుందని, ఈ మార్పుకు తెలంగాణే నాయకత్వం వహిస్తుందని ఆమె స్పష్టం చేశారు. తెలంగాణ మహిళల ప్రతిభ, ఆవిష్కరణలు, సామాజిక ఆర్థిక పురోగతిని ప్రపంచ వేదికపై ప్రతిధ్వనింపజేయడం ఈ గ్లోబల్ సమ్మిట్ లక్ష్యమని వెల్లడించారు.

తెలంగాణ దేశంలోనే అతి పెద్ద, అత్యంత ప్రభావవంతమైన మహిళా నెట్‌వర్క్‌ను నిర్మించిన రాష్ట్రమని, 65 లక్షల స్వయం సహాయక సంఘాలు గ్రామీణ, పట్టణ ఆర్థిక వ్యవస్థను కొత్త దిశలో నడిపిస్తున్నాయని ఆమె వివరించారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా గ్రామీణ పేద మహిళల నుంచి వికలాంగులు, వృద్ధ మహిళలు, అట్టడుగు వర్గాలు, ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ వరకు అందరికీ ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ఒక మహిళ కూడా వెనుకబడిపోకూడదని తెలంగాణ ప్రభుత్వ సంకల్పమని సీతక్క చెప్పారు.

గత రెండేళ్లలో చేపట్టిన కార్యక్రమాలు కేవలం సంక్షేమం వరకే పరిమితం కాలేదని, అవి మహిళల నిజమైన సాధికారత వైపు తీసుకెళ్లే సంస్కరణలని చెప్పారు. వడ్డీలేని రుణాలు, స్త్రీ నిధి ద్వారా భారీ స్థాయిలో అందించిన క్రెడిట్ సపోర్ట్, లక్షలాది సూక్ష్మ మధ్యతరగతి వ్యాపారాల ఏర్పాటుతో మహిళల ఆర్థిక స్వరూపం అమూల్యంగా మారిందని తెలిపారు. ప్రతి జిల్లాలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి భవనాలు మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంచిన కేంద్రాలుగా మారాయని అన్నారు. ప్రమాద బీమా, లోన్ బీమా వంటి రక్షణ వలయాలు సమాన అవకాశాలను బలపరుస్తున్నాయని వివరించారు.

ప్రభుత్వం ప్రోత్సాహంతో మహిళలు కొత్త రంగాల్లో అసాధారణ విజయాలు సాధిస్తున్నారని సీతక్క చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, కోర్టులు, హాస్పిటళ్లు, దేవాలయాలు, పర్యాటక ప్రదేశాల్లో నడుస్తున్న మహిళా శక్తి కాంటీన్లు స్థిరమైన ఆదాయ వనరులుగా మారగా, పాఠశాల యూనిఫార్ముల తయారీ, పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల అమలు, RTCకి అద్దె బస్సుల కొనుగోలు, మహిళల ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు మహిళలకు కొత్త వ్యాపార అవకాశాలను తెరిచాయని పేర్కొన్నారు. తెలంగాణలో 32 జిల్లాల్లో మహిళల చేత ఏర్పాటు కాబోతున్న 64 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లు దేశంలోనే తొలి ఉదాహరణగా నిలిచాయని ఆమె గర్వంగా తెలిపారు.

మహిళా సంఘాల కోసం విదేశీ సంస్థలు, జాతీయ స్థాయి కార్పొరేషన్లతో భాగస్వామ్యాలు ఏర్పరచడం ద్వారా పెద్ద ఎత్తున కొత్త అవకాశాలను సృష్టిస్తున్నామని సీతక్క చెప్పారు. మహాలక్ష్మి ఉచిత బస్ పయన పథకం మహిళల జీవితాల్లో సంచలన మార్పును తీసుకువచ్చిందని, రోజూ 30 లక్షల మహిళలు ఉపయోగించుకుంటూ ఇప్పటిదాకా రూ. 7,600 కోట్లు ఆదా చేశారని చెప్పారు. గ్యాస్ సిలిండర్‌ను రూ. 500కే అందించడం ద్వారా 45 లక్షల కుటుంబాలకు పెద్ద ఉపశమనం కలిగించినట్లు వివరించారు.

గ్రామీణ మరియు పట్టణ మహిళా అభివృద్ధిని ఒకే శ్రేణిలోకి తీసుకొచ్చేందుకు SERP, MEPMA విలీనం చారిత్రాత్మక నిర్ణయమని ఆమె చెప్పారు. భవిష్యత్తులో కోటి మంది మహిళలను శక్తివంతం చేయడం, లక్ష కోట్లు విలువైన మహిళా ఆర్థిక వ్యవస్థ నిర్మించడం, పెద్ద స్థాయిలో సంస్థాగత రుణాలు అందించడం వంటి లక్ష్యాలను ప్రభుత్వం నిర్దేశించిందని తెలిపారు. వికలాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, పలు వర్గాల ప్రజల కోసం కోసం సామాజిక భద్రతా కార్యక్రమాల రూపంలో పెన్షన్ల మొత్తాన్ని ఇప్పటికే రూ. 23,000 కోట్లు అందించడాన్ని ఆమె ప్రస్తావించారు.

2047 విజన్ గురించి మాట్లాడుతూ, అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు GDPలో 40%వరకు దోహదం చేస్తున్నా, భారత్ ఇంకా 20% కూడా దాటలేదని, ఈ అసమానతను తెలంగాణ చెరిపేస్తుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న 52% మహిళా శ్రామిక భాగస్వామ్యాన్ని 2047 నాటికి 90%కు పెంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో డే కేర్ సెంటర్లు, మహిళలకు భద్రతా రవాణా, తక్కువ వడ్డీ రుణాలు, మహిళా సహకార సమాఖ్యలు, ఆన్‌లైన్ మార్కెట్లు, ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఇవన్నీ మహిళల కేంద్రంగా ఆర్థిక ప్రగతిని వేగవంతం చేయడానికి తీసుకుంటున్న చర్యలని అన్నారు. తెలంగాణలో మహిళలు అవకాశాల కోసం ఎదురు చూడడం లేదని, అవకాశాలను స్వయంగా సృష్టించే శక్తి మహిళల్లో పెరిగిందని తెలిపారు. భవిష్యత్తులో మహిళా సాధికారత కోసం తమ ప్రభుత్వం చేపట్టబోయే ప్రణాళికలను ఆవిష్కరించారు. మహిళా శక్తి తోడుగా 2047 నాటికి తెలంగాణ త్రీ ట్రిలియన్ డాలర్ల లక్ష్యాన్ని చేరుకుంటుందని తెలిపారు.

పెట్టుబడిదారులు, జాతీయ మరియు అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు తెలంగాణలో మహిళా ఆధారిత అభివృద్ధి అవకాశాలను పరిశీలించాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**భారత్ ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 ప్రారంభోత్సవ కార్యక్రమం ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, వివిధ రంగాలకు చెందిన దేశ, విదేశాల ప్రముఖులు.**




**ఫ్యూచర్ సిటీ ప్రాంగణంలో ఒలెక్ట్రా ఎలక్ట్రికల్ కారును ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. స్వయంగా కారు నడిపిన సీఎం, అనంతరం ఎలక్ట్రిక్ బస్సును పరిశీలించిన సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి శ్రీధర్ బాబు**

తెలంగాణను దేశంలో ఒక సమున్నతమైన స్థానంలో నిలపాలన్న దృఢ సంకల్పంతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌తో ముందడుగు వేసిన మా ఈ ప్రయాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు అభిలషించారు. దీక్షా సంకల్పంతో నిర్ధేశించుకున్న లక్ష్య సాధనలో అందరి మద్దతు, సహాయ సహకారాలను కావాలని పారిశ్రామిక వేత్తలు, నిపుణులు, మేధావులు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

భారత్ ఫ్యూచర్ సిటీ (Bharat Future City) (మీర్‌ఖాన్‌పేట్) లో అత్యంత అద్భుతంగా ఏర్పాటు చేసిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 (Telangana Rising Global Summit 2025) తొలిరోజు సదస్సు ప్రారంభోత్సవంలో రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ ఇతర ప్రముఖులతో కలిసి ముఖ్యమంత్రి గారు పాల్గొన్నారు. దేశ, విదేశాల నుంచి అతిరథ మహారథులు హాజరైన ఈ సదస్సులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణ భవిష్యత్తు కోసం నిర్దేశిత లక్ష్యాలను సవివరంగా ఆవిష్కరించారు.

"దేశానికి స్వాతంత్రం సిద్ధించి వందేళ్లు పూర్తి చేసుకుని ఉత్సవాలు చేసుకునే 2047 నాటికి యువ రాష్ట్రమైన తెలంగాణ ఏం సాధించగలదని నిపుణులతో ఆలోచన చేసినప్పుడు తెలంగాణ రైజింగ్ 2047 (%Telangana Rising% 2047) ఆలోచనలకు బీజం పడింది. భవిష్యత్తు కోసం లక్ష్యాలను నిర్ణయించుకుని సాధించాలని సంకల్పించినప్పుడు తెలంగాణ సంస్కృతిలో దేవుళ్ల ఆశీర్వాదం తీసుకోవడం, ప్రజల మద్దతు, సహకారం కోరడం మా సంప్రదాయం.

తెలంగాణ భవిష్యత్తు కోసం రూపొందించుకున్న విజన్ లక్ష్యాల సాధన కోసం రాష్ట్రాన్ని సేవా రంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం.. అన్న మూడు ప్రాంతాలుగా విభజన చేశాం. ఈ మూడు ప్రాంతాల్లో స్పష్టమైన విధానాలతో దేశంలోనే తెలంగాణను మొట్ట స్థానంలో నిలపాలన్న లక్ష్యాలను నిర్దేశించాం. వాటినే క్యూర్, ప్యూర్, రేర్ అన్న మూడు ప్రత్యేక మండళ్లుగా విభజన చేశాం.

కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (CURE)
పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ (PURE)
గ్రామీణ వ్యవసాయ రీజియన్ ఎకానమీ (RARE)

ఈ లక్ష్యాల రూపకల్పనలో ప్రజల నుంచి అభిప్రాయాలను కోరాం. వారి అంచనాలు, ఆలోచనలు, కలలను మాతో పంచుకున్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, నీతి ఆయోగ్ నిపుణులతో సంప్రదింపులు జరిపి వారి సహాయ, సహకారాలను తీసుకున్నాం. తెలంగాణ రైజింగ్ దార్శనికతను రూపొందించడంలో సహాయ పడినందుకు వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు.

ఈ రకంగా నిర్ధేశించుకున్న లక్ష్యాల సాధనలో భాగంగా బృహత్తరమైన సంకల్పంతో నిర్వహిస్తున్న ఈ గ్లోబల్ సమ్మిట్‌కు వివిధ రంగాలకు చెందిన మేధావులు, నిపుణులు ఇందులో పాలుపంచుకోవడం తెలంగాణ అదృష్టంగా భావిస్తున్నాం.

వ్యాపారవేత్తలు, కార్పొరేట్ దిగ్గజాలు, విధాన నిర్ణేతలు, దౌత్యవేత్తలు, ప్రభుత్వ నిపుణులు హాజరైన ఈ రెండు రోజుల సమ్మిట్‌లో మీరందించే సలహాలు, ఆలోచనలు, అభిప్రాయాలను ప్రభుత్వం స్వీకరిస్తుంది.

1947 ఆగస్టు 15 అర్ధరాత్రి దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినప్పుడు మన నాయకులు దేశాన్ని ముందుకు నడిపించడానికి దూరదృష్టితో ఆలోచనలు చేశారు. ఒక గొప్ప దేశంగా తీర్చిదిద్దడానికి ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడానికి చర్చోపచర్చల అనంతరం ప్రజాస్వామిక, సార్వభౌమ, ప్రజాస్వామిక, లౌకిక, గణతంత్ర దేశంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో రాజ్యాంగాన్ని రూపొందించారు.

దేశ భవిష్యత్తుగా ఒక రోడ్ మ్యాప్ వేయాలని భావించిన మహాత్మగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లతో పాటు రాజ్యాంగ నిర్మాతల నుంచి ఎంతోమంది నుంచి మేము ప్రేరణ పొందాం.

తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారు. 2014 లో శ్రీమతి సోనియా గాంధీ, ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో తెలంగాణ కలను సాధించుకున్నాం. దేశంలో ఒక కొత్త యువ రాష్ట్రంగా అవతరించింది.

అలాంటి తెలంగాణలో 10 సంవత్సరాల తర్వాత ఇప్పుడు దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ప్రపంచంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నాలు ప్రారంభించాం. దేశంలో తెలంగాణ యువ రాష్ట్రం. ఈ రాష్ట్రం ఎంతో పెట్టుబడులకు సానుకూల వాతావరణం, ఎన్నో అవకాశాలున్నాయి.

2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, అలాగే 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా నిర్ధేశించుకున్నాం.

దేశ జనాభాలో తెలంగాణ దాదాపు 2.9% కలిగి ఉంది. జాతీయ జీడీపీలో దాదాపు 5% వాటాను అందిస్తున్నాం. 2047 నాటికి, దేశ జీడీపీలో 10% వాటాను తెలంగాణ అందించే విధంగా తీర్చిదిద్దాలనుకుంటున్నాం.

ఈ సందర్భంగా ఒక ఉదాహరణను ప్రస్తావించదలచుకున్నాను. చైనాలోని గ్వాంగ్ - డాంగ్ ప్రావిన్స్ గురించి ఉదహరిస్తా. గ్వాంగ్ డాంగ్ ఆర్థిక వ్యవస్థ చైనాలోని ఏ ఇతర ప్రావిన్స్‌కైనా అతిపెద్దది. 20 సంవత్సరాల్లో వారు ప్రపంచంలోనే అత్యధిక పెట్టుబడులు సాధించడమే కాకుండా వృద్ధిని సాధించారు.

తెలంగాణలో మేము కూడా ఆ నమూనాను అందిపుచ్చుకోవాలని నిర్ణయించాం. మేం చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాల నుంచి ప్రేరణ పొందాం. మేమిప్పుడు ఆ దేశాలతో పోటీ పడదలచుకున్నాం. అందుకోసం తెలంగాణ రైజింగ్ ప్రయాణంలో సహకరించాలని, పెట్టుబడులు పెట్టాలని, మాకు మద్దతు ఇవ్వడానికి వారిని ఆహ్వానించాం.

తెలంగాణ రైజింగ్ 2047 విజన్ లక్ష్యాలు కొంత కష్టంగా అనిపించవచ్చు. కానీ వాటిని సాధించగలమన్న విశ్వాసం మాకుంది. ఈ విషయంలో మా బృందానికి చెబుతున్నదేమంటే.. కష్టంగా ఉంటే దాన్ని వెంటనే చేసి చూపిద్దాం. మీరది అసాధ్యమని భావిస్తే మరికొంత గడువిస్తాను.

నిన్నటికంటే ఈరోజు నాలో మరింత నమ్మకం పెరిగింది. నిన్నటి రోజున అదొక కల, ఒక ప్రణాళిక. ఇప్పుడు మీరంతా మాకు మద్దతుగా నిలిచారు.

దృఢసంకల్పంతో సాగిస్తున్న మా ఈ ప్రయాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నాం. మీ అందరి మద్దతు, సహకారంతో లక్ష్యాలను సాధించగలం.

రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం భవిష్యత్తు ప్రణాళికలతో సాగుతున్న తెలంగాణ రైజింగ్‌కు తిరుగులేదు. ఒక మంచి సంకల్పంతో వేసిన ఈ ముందడుగులో మా లక్ష్యాలను సాధించడానికి మీరంతా భాగస్వాములు కావాలని కోరుకుంటున్నా.." అని ముఖ్యమంత్రి అన్నారు.








**_తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో ముఖ్యమంత్రి వివిధ రంగాల నిపుణులు పారిశ్రామిక వేత్తలు, వివిధ కంపెనీల ప్రతినిధులతో విడివిడిగా చర్చలు జరిపారు._**

నోబెల్ శాంతి బహుమతి గ్రహీత శ్రీ కైలాష్ సత్యార్థి గారితో, బాలల హక్కులు, విద్య, మరియు యువత సాధికారత అంశాలపై చర్చించారు.

కొరియా ప్రతినిధులతో సమావేశమై, ఎలక్ట్రానిక్స్ మరియు గ్రీన్ ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులపై చర్చించారు.

ట్రంప్ మీడియా ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు,

అమెజాన్ ప్రతినిధులతో భేటీ అయ్యారు. అమెజాన్ సంస్థ తెలంగాణలో లాజిస్టిక్స్ మరియు రిటైల్ రంగాల్లో విస్తరణపై ఆసక్తి చూపింది.

IKEA సంస్థ ప్రతినిధులతో సమావేశమై, టెక్స్టైల్ మరియు ఫర్నిచర్ తయారీ రంగాల్లో MSME భాగస్వామ్యంపై చర్చించారు.

వియత్నాంకు చెందిన ప్రముఖ సంస్థ VINGroup ప్రతినిధులతో సమావేశమై, ఎలక్ట్రిక్ వాహనాలు మరియు హెల్త్‌కేర్ రంగాల్లో పెట్టుబడులపై చర్చించారు.

ఎలక్ట్రానిక్స్ రంగ ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశంలో ఫ్యూచర్ సిటీలో ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ హబ్ స్థాపనపై చర్చించారు.

SIDBI, వరల్డ్ బ్యాంక్, వెస్టన్ యూనియన్ ప్రతినిధులతో సమావేశమై, స్టార్టప్ ఫండింగ్ మరియు MSME ఫైనాన్స్ అంశాలపై చర్చించారు.

మాన్యుఫాక్చరింగ్, లాజిస్టిక్స్ మరియు వేర్‌హౌజింగ్ రంగ ప్రతినిధులతో భేటీ అయ్యారు.

యూనివర్సిటీ ఆఫ్ లండన్‌తో ఉన్నత విద్యా భాగస్వామ్య MoU కుదిరింది.

వంతార కన్జర్వేటరీ ప్రాజెక్ట్‌పై MoU సంతకాలు జరిగాయి.

చివరగా ఆసియాన్ దేశాల రాయబారులు, వివిధ దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులతో సీఎం సమావేశమయ్యారు.









# భోగాపురం అలా... విజయవాడ ఇలా

విజయవాడ, డిసెంబర్ 8, భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం 2026 జూన్‌కు మొదటి దశ పూర్తి చేసి విమానాలు రన్‌వేలో ల్యాండ్ చేసేందుకు సిద్ధమవుతుంటే, కృష్ణా జిల్లా గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ నిర్మాణం మాత్రం ఏళ్లకేళ్లు సాగుతోంది. ఐదున్నరేళ్ల క్రితం రూ.470 కోట్ల బడ్జెట్‌తో ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవనం పనులు మొదలయ్యాయి. 30 నెలల్లో పూర్తి చేస్తామని ప్రకటించారు. కానీ 68 నెలలు దాటినా ముగిసే పరిస్థితిలో లేదు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్ట్ ను ఉఓఖీ గ్రూప్ నిర్మిస్తోంది. రూ.4,590 కోట్లతో వేగంగా పనులు పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే 90 శాతానికిపై పనులు పూర్తి అయ్యాయి. వచ్చే నెలలో విమానాల ట్రయల్ రన్స్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. 2,800 ఎకరాల్లో 1,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం, అంతర్జాతీయ సర్వీసులు, కార్గో హబ్‌గా మారేందుకు సిద్ధమవుతున్న ఈ ప్రాజెక్ట్, ఉత్తరాంధ్ర కు మైలురాయిగా మారనుంది. గన్నవరం విమానాశ్రయం టెర్మినల్ మాత్రం ఆలస్యంగా జరుగుతోంది. 2019లో మొదలైన టెర్మినల్ నిర్మాణం, లోపలి సిమెంట్ స్ట్రక్చర్ పూర్తయినా, వెలుపలి స్టీల్ ఫ్రేములు, గ్లాస్ ఫాసాడ్ పనులు మాత్రం సాగుతున్నాయి. తాజా అంచనాల ప్రకారం, మరో ఆరు నెలలు పట్టే అవకాశం ఉంది. అంటే 2025 జూన్ లక్ష్యం కూడా దాటిపోతుంది. ఈ జాప్యం వల్ల రన్‌వే విస్తరణ చేసినా నిరుపయోగంగా పడిపోయింది. దిల్లీ, ముంబైకి మాత్రమే బోయింగ్ సర్వీసులు పరిమితమయ్యాయి. అంతర్జాతీయ ఫ్లైట్లు, పెద్ద ఎయిర్‌లైన్స్ సర్వీసులు ఆలస్యమవుతున్నాయి. విజయవాడ?హైదరాబాద్ రూట్‌లో ట్రాఫిక్ పెరిగినా దానికి తగ్గట్లుగా చర్యలు తీసుకోలేకపోతున్నారు. కేంద్ర ఏవియేషన్ మంత్రి కి రామ్మోహన్‌నాయుడు స్వయంగా రెండుసార్లు విజయవాడకు వచ్చి పరిశీలించారు. పనులు ఆలస్యంగా చేస్తున్న కాంట్రాక్టర్ ను హెచ్చరించారు. ఏడాదిన్నరలో కొత్త గడువులు పెట్టారు, 2025 జూన్ డెడ్‌లైన్‌లు జారీ చేశారు. కానీ పనులు మాత్రం ఊపందుకోవడం లేదు. నిర్లక్ష్యం ఎందుకన్న విమర్శలు ప్రజల నుంచి వస్తున్నాయి.

# సాగర తీరంలో రియల్ బూమ్

విశాఖపట్టణం, డిసెంబర్ 8, సాగరతీరం విశాఖపట్నం అభివృద్ధి మీద ఏపీ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. దీంతో విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకు వస్తున్నాయి. దీంతో విశాఖలో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటోంది. అయితే నిర్మాణ రంగాన్ని సిబ్బంది కొరత వేధిస్తోందని బిల్డర్లు చెప్తున్నారు. మౌలిక వసతుల ప్రాజెక్టులలో పురోగతి ఉన్నప్పటికీ.. నైపుణ్యం కలిగిన సిబ్బంది సరైనంతగా లేకపోవటంతో అమల్లో జాప్యం జరుగుతోందని చెప్తున్నారు. దీంతో ఖర్చులు పెరుగుతున్నాయని వెల్లడిస్తు?న్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నం అభివృద్ధి మీద ప్రత్యేక దృష్టి సారించింది. సాగర తీరం విశాఖను ఏపీ ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలోనే విశాఖపట్నానికి జాతీయ, అంతర్జాతీయ సంస్థలు తరలి వస్తున్నాయి. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ఐటీ సంస్థలు కూడా విశాఖలో పెట్టుబడులు పెడుతున్నాయి. దీంతో విశాఖపట్నం సహా ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగం క్రమంగా పుంజుకుంటోంది. దీనికి తగినట్లుగానే నిర్మాణ రంగం కూడా పుంజుకుంది. అయితే విశాఖలో నిర్మాణ రంగాన్ని ఓ సమస్య ఇబ్బంది పెడుతోందని నిర్మాణ రంగంలోని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.విశాఖపట్నంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో నిర్మాణ కార్యకలాపాలు పెరుగుతున్నాయి, అయితే నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత కారణంగా విశాఖపట్నం నగర వృద్ధి మందగిస్తోందని బిల్డర్లు అభిప్రాయపడుతున్నారు. స్మార్ట్-సిటీ అప్‌గ్రేడ్‌లు, విమానాశ్రయ విస్తరణ, గృహనిర్మాణ ప్రాజెక్టులలో పురోగతి ఉన్నప్పటికీ.. నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత కారణంగా వీటి అమలు ఆలస్యం అవుతోందని అంటున్నారు. ఫలితంగా ఖర్చులను పెంచుతోందని కాంట్రాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. అనుభవజ్ఞులైన మేసన్‌లు, ఎలక్ట్రీషియన్లు, ఫినిషింగ్ కార్మికులు దొరకడం లేదని చెప్తున్నారు. దీంతో ప్రాజెక్టుల నిర్మాణం ఆలస్యమవుతోందని.. ఫలితంగా ఖర్చులు పెరగడమే కాకుండా, చిన్న, మధ్య తరహా సంస్థలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని చెప్తున్నారు.మరోవైపు విశాఖపట్నం నగరంలో మరిన్ని పనులు చేపట్టడానికి బిల్డర్లు సిద్ధంగా ఉన్నప్పటికీ.. నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత వేధిస్తోందని క్రెడాయ్ అధికారులు చెప్తున్నారు. విశాఖపట్నం దాని మౌలిక సదుపాయాల లక్ష్యాలను చేరుకోవాలంటే బలమైన, నమ్మదగిన శ్రామిక శక్తి అవసరమని వెల్లడిస్తు?న్నారు. సిబ్బందిలో పనితనాన్ని మెరుగుపరచడానికి , బిల్డర్లలో విశ్వాసాన్ని పెంపొందించడానికి క్రెడాయ్ నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోందన్నారు.మరోవైపు నైపుణ్యం కలిగిన సిబ్బంది కొరత కారణంగా విశాఖపట్నంలో ఇప్పటికే మున్సిపల్ ప్రాజెక్టుల నిర్మాణాలు మందగించాయి. ముఖ్యంగా రోడ్డు పనులు, పబ్లిక్ హాస్టళ్ల వంటి మునిసిపల్ ప్రాజెక్టులను నెమ్మదించాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాగే ఆలస్యమయ్యే కొద్దీ ఇళ్లు కొనుగోలు చేసే వారిలో విశ్వాసం తగ్గుతుందని రియల్ ఎస్టేట్ డెవలపర్లు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో నైపుణ్యం కలిగిన సిబ్బంది కోసం.. స్కేల్-అప్ అప్రెంటిస్‌షిప్‌లు, కాంట్రాక్టర్-ఇన్‌స్టిట్యూట్ లింకేజీలు, ప్రోత్సాహకాలు వంటివి అమలు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ఆదిమూలం రివర్స్ అటాక్..

తిరుపతి డిసెంబర్ 8, తిరుపతి జిల్లా సత్యవేడు పాలిటిక్స్ రోజుకో మలుపు తిరుగుతున్నాయి. రాసలీల వీడియోతో ఇరికిపోయిన సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిమూలంను టీడీపీ అధిష్టానం పక్కన పెట్టి, శంకర్ రెడ్డి అనే కొత్త నేతను ఇంచార్జ్‌గా నియమించడంతో రగడ మొదలైంది. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నా.. తనకు సరైన ప్రోటోకాల్ దక్కడం లేదంటూ ఆదిమూలం గొడవ చేస్తున్నారు. తిరిగి తనకు పార్టీలో స్థానం దక్కదని డిసైడ్ అయిన ఆదిమూలం..ఇక తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమయ్యారట. మరోవైపు పార్టీ ఇంచార్జ్ శంకర్ రెడ్డి కూడా తనదైన శైలిలో పావులు కదుపుతూ, నియోజకవర్గంపై పట్టు సాధించే ప్రయత్నం చేస్తున్నారట. టీడీపీ అంతర్గత కలహాలతో సత్యవేడు రాజకీయం రసవత్తరంగా మారింది.కోనేటి ఆదిమూలం. సీనియర్ మోస్ట్ పొలిటికల్ లీడర్. జడ్పీటీసీ నుంచి ఎమ్మెల్యే వరకు ఎదిగారు. మొన్నటి ఎన్నికల్లో లాస్ట్ మూమెంట్‌లో టీడీపీ టికెట్ దక్కించుకుని సత్యవేడు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత కొద్ది నెలలకే..రాసలీల వీడియో రూపంలో బ్యాడ్ లక్ ఆయన తలుపు తట్టింది. దీంతో సీఎం చంద్రబాబు ఆదిమూలంపై సస్పెన్షన్ వేటు వేశారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసినప్పటి నుంచి ఆదిమూలం తిరిగి టీడీపీకి దగ్గరయ్యేందుకు రకరకాల యత్నాలు చేశారు. అయితే పార్టీ పెద్దలు మాత్రం ఆదిమూలంను పట్టించుకోలేదు.లేటెస్ట్‌గా శంకర్ రెడ్డిని టీడీపీ అధిష్టానం సత్యవేడు నియోజకవర్గ పార్టీ కోఆర్డినేటర్‌గా నియమించింది. గత కొన్నేళ్లుగా టీడీపీకి తెరవెనక సహాయ సహకారాలు అందిస్తున్న శంకర్ రెడ్డి ఇప్పుడు నేరుగా సీన్‌లోకి వచ్చారు. మరోవైపు తనకు పార్టీలోకి రీఎంట్రీ లేదని కన్ఫామ్ చేసుకున్న ఆదిమూలం..ఇక రివర్స్ అటాక్ స్టార్ట్ చేశారు. పార్టీ ఇంచార్జ్ శంకర్ రెడ్డిపై మాటల యుద్ధానికి దిగుతున్నారు. ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గమైన సత్యవేడులో శంకర్ రెడ్డికి ఏం పని అంటూ..విమర్శలు ఎక్కుపెడుతున్నారు ఎమ్మెల్యే. తాను దళితుడిని అయినందు వల్లే అధికారులు గౌరవం ఇవ్వడం లేదని, ప్రోటోకాల్ ఉల్లంఘన జరుగుతుందంటూ వాయిస్ రైజ్ చేస్తున్నారు. దీంతో నియోజకవర్గంలో టీడీపీ రెండు వర్గాలుగా విడిపోయింది. ఇటీవల జరిగిన పార్టీ సమావేశంలోనూ రెండు వర్గాలు గొడవ పడ్డాయి. ఈ వివాదం క్రమంగా ముదురుతోంది.నియోజకవర్గ ఇంచార్జ్‌గా వచ్చిన శంకర్ రెడ్డి కూడా తనదైన శైలిలో పావులు కదుపుతున్నారు. దూకుడుగా ముందుకు వెళ్తూ ఎమ్మెల్యే ఆదిమూలంకు అన్ని విధాలుగా చెక్ పెట్టి, ఆయనను ఒంటరి చేసే ప్రయత్నాలు మొదలుపెట్టారట. నియోజకవర్గమంతా కలియ తిరుగుతూ మండలాల వారీగా కొత్త టీమ్‌ను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆదిమూలంకు వ్యతిరేక వర్గాన్ని కూడగడుతున్నారు. అధిష్టానం ఫ్రీ హ్యాండ్ ఇవ్వడంతో సత్యవేడులో మళ్లీ పార్టీని గాడిన పెట్టే పనిలో ఉన్నారు.మరోవైపు నియోజకవర్గంలోని ఎస్సీ నాయకులంతా ఇటీవల తిరుపతిలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆదిమూలం వ్యవహారాన్ని ఎండగట్టడం సంచలనంగా మారింది. పార్టీ నిర్ణయమే తమకు శిరోధార్యమని, తమ నాయకుడు శంకర్ రెడ్డి మాత్రమే అని ఎస్సీ నాయకులు గట్టిగా తెగేసి చెబుతున్నారు. దళిత కార్డుతో శంకర్ రెడ్డిని ఇరుకున పెట్టాలని చూడటం తగదని ఎమ్మెల్యే ఆదిమూలంపై ఆయన సొంత సామాజికవర్గం బాణాలు ఎక్కుపెడుతోంది.వైసీపీలో ఉన్నప్పుడు కూడా ఆదిమూలం తమను ఇలానే ఇబ్బందులు పెట్టేవారని, టీడీపీలోకి వచ్చాక కూడా ఆయన వైఖరిలో మార్పు రాలేదని తెలుగు తమ్ముళ్లు ఎదురుదాడికి దిగారు. ఇలా సైకిల్ పార్టీలో సరికొత్త పొలిటికల్ గేమ్..సత్యవేడు పాలిటిక్స్‌లో చర్చనీయాంశంగా మారింది. రాబోయే రోజుల్లో ఆదిమూలం రియాక్షన్ ఎలా ఉంటుందో..టీడీపీ అధిష్టానం ఈ వ్యవహారానికి ఎలా చెక్ పెడుతుందో చూడాలి.

# సలసలగా మారుతున్న శింగనమల

అనంతపురం, డిసెంబర్ 8, శింగనమల నియోజకవర్గంలో టీడీపీ, వైసీపీలు పోటా పోటీగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. ఎన్నికలకు ఇంకా మూడేళ్లు సమయం ఉండగానే శింగనమలలో ఎన్నికల హీట్ మొదలయిందని చెప్పాలి. ప్రస్తుత ఎమ్మెల్యే,మాజీ మంత్రి ఇద్దరూ చెరొక పార్టీ తరుపున కార్యక్రమాలను చేపట్టడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో కంటే శింగనమలలో ఇప్పటికే పొలిటికల్ హీట్ పెరిగిందంటున్నారు. అనంతపురం జిల్లాలోని శింగనమల నియోజకవర్గం రిజర్వ్‌డ్ నియోజకవర్గం. వచ్చే ఎన్నికల నాటికి ఇది రిజర్వ్ డ్ నియోజకవర్గంగా ఉంటుందని చెప్పలేని పరిస్థితి. ఎందుకంటే నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఈ నియోజకవర్గం ఎలాగైనా మారే అవకాశముంది.అయితే శింగనమలలో గత ఎన్నికల్లో టీడీపీ తరుపున పోటీ చేసిన బండారు శ్రావణి విజయం సాధించారు. వైసీపీ అభ్యర్థి వీరాంజనేయులుపై గెలుపొందారు. గతంలో ఈ నియోజకవర్గం కాంగ్రెస్ కు కంచుకోట. ఆ తర్వాత వైసీపీకి అడ్డాగా మారింది. 2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి గెలిచిన జొన్నలగడ్డ పద్మావతిని పక్కనపెట్టి జగన్ కొత్త ప్రయోగం చేశారు. ట్రక్కు డ్రైవర్ వీరాంజనేయులును పోటీకి దింపారు. రాష్ట్రమంతటా ప్రచారం చేసుకున్నారు. తాను ట్రక్కు డ్రైవర్ కు సీటు ఇచ్చునని, డబ్బులున్న వారికి ఇవ్వలేదని,సామాన్యులకు తమ పార్టీ పెద్దపీట వేస్తుందని పదే పదే చెప్పారు. కానీ శింగనమల ప్రజలు వైసీపీ అభ్యర్థిని ఆదరించలేదు. 2019 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన బండారు శ్రావణికే పట్టం కట్టారు.కానీ మాజీ మంత్రి, మాజీ పీసీసీ చీఫ్ సాకే శైలజానాథ్ వైసీపీలో చేరిన తర్వాత ఈ నియోజకవర్గంలో వైసీపీ మళ్లీ పుంజుకుంది. శైలజానాథ్ అక్కడే ఉండి ప్రజా సమస్యలపై స్పందిస్తున్నారు. అరటి రైతులకు గిట్టుబాటు ధర లభించలేదని ఆయన కలెక్టరేట్ వద్ద ఆందోళనకు దిగారు. ఇక తాజాగా ఒక రైతు మరణించడంతో దానిపై కూడా వైసీపీ, టీడీపీ రాజకీయాలు చేశాయి. అరటి పంట వేసి నష్టపోయి రైతు చనిపోయాడని వైసీపీ నేతలు చెబుతుంటే, టీడీపీ నేతలు మాత్రం ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్య చేసుకున్నాడని చెబుతున్నారు. రైతు ఆత్మహత్య విషయంలోనూ వైసీపీ, టీడీపీలు రాజకీయంగా తమకు అనుకూలంగా మలచుకోవాలని ప్రయత్నించాయి. రాష్ట్రంలో లేని విధంగా శింగనమలలో రాజకీయ వేడి మూడేళ్ల ముందే ప్రారంభమైంది.

# 37 మంది ఎమ్మెల్యేలు మారలేదు..

విజయవాడ, డిసెంబర్ 8, ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. వన్ టూ వన్ భేటీల తర్వాత ఎమ్మెల్యే పనితీరు మెరుగైందని చంద్రబాబు అన్నారు. 37 మంది శాసనసభ్యులు మినహా మిగతా అందరి పనితీరు మెరుగుపడిందని.. ఓ 37 మంది ఎమ్మెల్యేల పనితీరు ఇంకా మెరుగుపడాల్సి ఉందన్నారు. ప్రతి ఎమ్మెల్యే పనితీరుపైనా సర్వే నివేదికలు తెప్పించుకుంటున్నానన్న చంద్రబాబు.. పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. శనివారం రోజున టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో టీడీపీ నేతలతో చంద్రబాబు భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. బీజేపీ కోసం ఆర్ఎస్ఎస్ ఎలా నిస్వార్థంగా పనిచేస్తోందో.. అదే తరహాలో ఓ సిద్ధాంతం ప్రకారం పార్టీ క్యాడర్‌ను సంసిద్ధం చేసుకోవాలని నేతలకు సూచించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీరుపైనా చంద్రబాబు చర్చించారు. వైఎస్ జగన్ అర్థం పర్థం లేకుండా మాట్లాడే మాటలు పట్టించుకోవద్దని సూచించారు. విజ్ఞత కోల్పోయి మాట్లాడుతున్న మాటలకు విలువ లేదన్న చంద్రబాబు.. ప్రజలే వారికి బుద్ధి చెబుతారని అన్నారు. మీడియాతో చిట్ చాట్ సందర్భంగా సీఎం చంద్రబాబు తిరుమల పరకామణి కేసుపై కీలక వ్యాఖ్యలు చేశారు. పరకామణిలో రూ.70వేల చోరీ చేసి.. రూ.14కోట్ల ఆస్తి రాసిచ్చేందుకు సిద్ధమయ్యారంటే ఎంత సంపాదించి ఉండొచ్చని చంద్రబాబు ప్రశ్నించారు. పరకామణి కేసులో వైఎస్ జగన్ శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడారని చంద్రబాబు విమర్శించారు, వైఎస్ జగన్‌కు దేవుడు అన్నా, భక్తుల మనోభావాలు అన్నా పట్టింపులేదని.. దొంగతనాన్ని కూడా తప్పు కాదనే వాళ్లను ఏమనాలని చంద్రబాబు ప్రశ్నించారు. నేరస్తుల్ని వెనకేసుకొస్తూ సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని మండిపడ్డారు. తిరుమల శ్రీవారి భక్తులు, ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని చంద్రబాబు అన్నారు.మరోవైపు ఏపీలో లేడీ డాన్ల వ్యవహారం చర్చనీయాంశమవుతున్న వేళ చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. నెల్లూరులో అరుణ, అరవ కామాక్షి వ్యవహారం చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో లేడీ డాన్ల విషయంపై చంద్రబాబు మీడియాతో చిట్ చాట్ సందర్భంగా స్పందించారు. వైసీపీ హయాంలో నెల్లూరులో మాఫియా చాపకింద నీరులా విస్తరించిందని ఆరోపించారు. లేడీ డాన్లు తయారు కావటం ఆశ్చర్యమేసిందన్న చంద్రబాబు..నేరాలకు పాల్పడే వారి తోకలు కట్ చేస్తామని హెచ్చరించారు.అమరావతిలో సమస్యలు పరిష్కారమై ప్రశాంతంగా ఉంటే.. కొంతమంది తట్టుకోలేకపోతున్నారన్న చంద్రబాబు... రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇక టీడీపీ హయాంలో హైదరాబాద్ అభివృద్ధి చెందిందన్న వాస్తవాన్ని తెలంగాణలో అధికారంలో ఉన్న పార్టీలు కూడా గుర్తిస్తున్నాయన్న చంద్రబాబు.. పరోక్షంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు.

ఏపీలో జోనల్ వ్యవస్థ

ఏపీ సమగ్రాభివృద్ధి కోసం ప్రత్యేకంగా జోన్ వ్యవస్థను తీసుకొస్తామని చెబుతున్నారు. బాబు నో మూడు జోన్లు అన్న మాట రావడంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. గతంలో వైసీపీ తెచ్చిన మూడు రాజధానుల ఫార్ములాకు కౌంటర్‌గానే జోన్ స్లోగన్ అందుకున్నారన్న టాక్ వినిపిస్తోంది.మళ్లీ ఫ్యూచర్‌లో కూడా ఆర్థిక, న్యాయ, పరిపాలనా రాజధాని అని లేనిపోని రచ్చ లేకుండా..డెవలప్‌మెంట్ మోడల్‌తో జోన్ సిస్టమ్‌కు ప్రపోజల్ రెడీ చేస్తున్నారట. అభివృద్ధి కోసమే జోన్ వ్యవస్థ అని బాబు చెప్తున్నప్పటికీ..వైసీపీని పూర్తిగా కార్నర్ చేయడానికే అన్న చర్చ అయితే జరుగుతోంది. అయితే మూడు ప్రాంతాలను మూడు జోన్లుగా చేసి..స్పెషల్ బోర్డు..స్పెషల్ ఆఫీసర్లను కూడా పెట్టేందుకు అంతా సిద్ధమవుతోందట. అభివృద్ధి పనులు, పెట్టుబడులు, ప్రాజెక్టులపై ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేస్తూ.. ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయం ఇంప్లిమెంట్ అయ్యేలా మాస్టర్ ప్లాన్ రెడీ చేస్తున్నారట. విశాఖ, అమరావతి, రాయలసీమను ఆర్థిక జోన్లుగా డివైడ్ చేసి..ప్రతీ జోన్‌కు మూడు కమిటీలు ఉండేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు చెబుతున్నారు. విశాఖ జోన్‌లోకి ఉత్తరాంధ్రలోని 9 జిల్లాలు..అమరావతి జోన్‌లోకి 8 జిల్లాలు, రాయలసీమ జోన్‌లోకి 9 జిల్లాలు రాబోతున్నాయి. రాయలసీమ జోన్‌కు తిరుపతి కేంద్రంగా ఉండబోతోంది. మూడు ఎకనామిక్ జోన్లకు కలిపి సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఓ స్టీరింగ్ కమిటీ కూడా ఉండేలా వ్యూహరచన చేస్తున్నారట.అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకూడదనేదే తమ ఆలోచన అంటున్నారు చంద్రబాబు. రాష్ట్రంలో మూడు ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ప్రకటించారు. రీజనల్ బోర్డులతో అభివృద్ధి అన్ స్టాపబుల్‌గా కొనసాగుతుందని అంచనా వేస్తున్నారు. ఏపీలో గతంలో ఉన్న 13 జోన్ల వ్యవస్థను మార్చి, మూడు ప్రధాన జోన్లుగా చేయాలనే ప్రతిపాదన చర్చలో ఉంది. 2024 ఎన్నికల్లో టీడీపీ మ్యానిఫెస్టోలో ఈ అంశాన్ని ప్రస్తావించారుఇప్పుడు అమల్లోకి తెచ్చే ప్లాన్ చేస్తున్నారు. ఉత్తరాంధ్ర జోన్‌లో పోర్టులు, టూరిజం, ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్‌పై ఫోకస్ చేయనున్నారట. కోస్తా జోన్‌లో రాజధాని అమరావతి అభివృద్ధి, అగ్రికల్చర్, ఎ హబ్‌లు వంటి అంశాలు కీలకంగా కానున్నాయి. రాయలసీమ జోన్‌లో మ్యానుఫ్యాక్చరింగ్ సెక్టార్‌తో పాటు ప్రాజెక్టులు, ఇన్వెస్ట్‌మెంట్లను అట్రాక్ట్ చేసే వ్యూహం ఉందట. ప్రతి జోన్‌కు సెపరేట్ బడ్జెట్, మానిటరింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తామంటోంది సర్కార్.పబ్లిక్ అటెన్షన్ గ్రాబ్ చేసేలా రీజనల్ బోర్డులపై టైమ్ చూసి లీకులు ఇచ్చారని అంటున్నారు. వైసీపీ మూడు రాజధానుల ఫార్ములా ఎలాగూ సక్సెస్ కాలేదు. కానీ కూటమి ప్రభుత్వం అమరావతి కేంద్రంగానే అభివృద్ధి చేస్తోందన్న విమర్శ ఉంది. అందుకే చంద్రబాబు రీజనల్ బోర్డుల ఏర్పాటుకు ప్లాన్ చేశారని అంటున్నారు. వైసీపీ మూడు రాజధానుల ఎజెండాకు కౌంటర్‌గా..జోన్ నినాదం ఎత్తుకున్నారని చెప్పుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతిలో డెవలప్‌మెంట్‌ను స్పీడప్ చేశారు.రాజధాని పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలనే ఆలోచనలో ఉన్నారు. అయితే అమరావతి రాజధాని అభివృద్ధి చేస్తూనే ఏపీలో మూడు ప్రాంతాల ఈక్వల్‌గా డెవలప్ చేయాలన్న స్టాండ్‌తో బాబు ముందుకు రావడం హాట్ టాపిక్ అవుతోంది.ఏపీలో అమరావతిని మాత్రమే అభివృద్ధి చేసి మిగిలిన ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్నారని వైసీపీ విమర్శలు చేయకుండా..అపోజిషన్‌కు అసలు చాన్సే ఇవ్వొద్దన్న ఆలోచనతో బాబు ఉన్నారట. అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి..పెట్టుబడులు..ఒక్క మాటలో చెప్పాలంటే అభివృద్ధి వికేంద్రీకరణ అన్నట్లుగా రీజనల్ బోర్డులను తెస్తున్నారట. బాబు చెబుతున్న మూడు జోన్ల నినాదం ఏపీ రూపురేఖలను మారుస్తుందా లేదా అనేది వేచి చూడాలి.

# ఆన్ లైన్ లో పందెం కోళ్లు...

ఏలూరు, డిసెంబర్ 8, సంక్రాంతి అనగానే తెలుగు వారికి గోదావరి జిల్లాల్లో జరిగే కోడి పందేలు గుర్తుకువస్తాయి. భీమవరం పరిసరాల్లో పందేలకు ఉండే డిమాండ్‌కు తగ్గట్టే పుంజుల విషయంలో శ్రద్ధ పెడతారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లో నాటుకోళ్ల పెంపక సెంటర్లు 200లకు పైగా ఉన్నాయి.సంక్రాంతి సీజన్‌లో వీటి విక్రయాల ద్వారా రూ.15 కోట్ల పైనే వ్యాపారం జరుగుతుంది. గతంలో కోడిపుంజులు కొనాలంటే వాటిని పెంచేవారి వద్దకు వెళ్లి కొనేవారు. ఇప్పుడు ఆన్‌లైన్‌లోనూ వాటిని అమ్ముతున్నారు.పందెం కోళ్లకు శిక్షణను ఇవ్వడంతో పాటు మేత, మందులకు ఒక్కో పుంజుకు రూ.20,000-రూ.25,000 వరకు ఖర్చుచేస్తారు. ఒక్కో పుంజు రూ.50 వేల నుంచి రూ.లక్షల్లో ధర పలుకుతుంది.ఫేస్‌బుక్‌తో పాటు ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్‌ను వాడుకుంటూ భీమవరం, తాడేపల్లిగూడెం, కోనసీమ వంటి ప్రాంతాల్లోని కొందరు వీటిని అమ్ముతున్నారు. ఆ కోళ్లను సంబంధించిన వివరాలు అన్నీ చెబుతున్నారు. కోళ్లను ఇస్తున్న శిక్షణ, ఆహారం వంటి వివరాలపై రీల్స్ చేసి పెడుతున్నారు. అంతేకాదు, ఈ-కామర్స్ వెబ్‌సైట్లలోనూ పందెం కోళ్లు దర్శనమిస్తున్నాయి.సంక్రాంతి సంబరాలు మరి కొద్దిరోజుల్లో ప్రారంభం కానున్నాయి. వందల కోట్లలో జరిగే పందేలు కావడంతో పందెం కోళ్లు మామూలుగా ఉండవు. బాడీ బిల్డింగ్ లేదా కుస్తీ పోటీల్లో దిగేటప్పుడు ఎలా తర్ఫీదు పొందుతారో అచ్చం అలానే పందెం కోళ్లను సిద్ధం చేస్తారు. పందేలు వందల కోట్లలో ఉంటే పందెం కోళ్లు ఎంత ధర పలుకుతుంటాయో తెలుసా..గోదావరి జిల్లాల్లో పందెం కోళ్ల పెంపకం కూడా ఓ వ్యాపారం మరి.సంక్రాంతి వచ్చిందంటే పిండి వంటలు, అతిథి మర్యాదలే కాదు.. కోస్తా జిల్లాల్లో మరీ ముఖ్యంగా గోదావరి జిల్లాల్లో కోడి పందేలు పెద్దఎత్తున ఉంటాయి. కోడి పందేల కోసం ప్రత్యేకంగా స్టేడియంలు నిర్మిస్తారు. ఎల్‌సిడీ స్క్రీన్లపై కోడి పందేలను చూపిస్తారు. ఫ్లడ్ లైట్ వెలుతురులో రాత్రులు కూడా యథావిధిగా కొనసాగుతాయి. పోలీసులు అనుమతిచ్చినా ఇవ్వకున్నా కోడి పందేలు ఆగవు.కోడి పందేలకు సిద్ధమయ్యే కోళ్ల ధర కనీసం 20 వేల నుంచి ప్రారంభమై 2 లక్షల వరకూ ఉంటుంది. ఇది కేవలం కోడి పుంజు ఖరీదు మాత్రమే. పందెం కోళ్లలో చాలా రకాలుంటాయి. కాకి, సేతు, పర్ల, కొక్కిరాయి, డేగ, నెమలి, కౌజు, పూర, నల్లబొర ఇంకా ఇతర రకాలున్నాయి. జాతిని బట్టి రంగును బట్టి ధర ఉంటుంది. సంక్రాంతి 6-8 నెలల ముందు నుంచే వీటికి ప్రత్యేక శిక్షణ ఉంటుంది. తిండికే చాలా ఖర్చు పెడుతుంటారు. బాదం పప్పు, పిస్తా, అంజీర్, తేనె, మటన్ కీమా, విటమిన్ ట్యాబ్లెట్స్ ఇలా మెనూ పెద్దదే ఉంటుంది. డ్రై ఫ్రూట్స్ మూడు పూటలా పెడతారు. స్నానం గోరు వెచ్చని నీటితో చేయిస్తారు. చిన్న చిన్న కొలనులు ఏర్పాటు చేసి ఈత కొట్టిస్తూ ట్రైనింగ్ ఇస్తారు. ఆయుర్వేద వనమూలికలతో తయారైన ఆయిల్‌తో కోళ్లకు మసాజ్ చేస్తారు. కోళ్లు యాక్టివ్‌గా ఉండేందుకు ఈ ప్రక్రియ తోడ్పడుతుందంటారు. కేవలం రెండు ఉభయ గోదావరి జిల్లాల్లోనే సంక్రాంతికి 300-500 బరులు సిద్ధమౌతాయి. రాజమండ్రి, కాకినాడ, రాజానగరం, కాట్రేనికోన, అమలాపురం, రాజోలు, రావులపాలెం, సఖినేటిపల్లి, అంబాజీ పేట, కొత్తపేట, మలికిపురం, నర్సాపురం, భీమ వరం, పాలకొల్లు, వీరవాసరం, తణుకు, ఏలూరు, భీమడోలు ఇలా అన్ని ప్రాంతాల్లో భారీగా కోడి పందేలు కోట్ల రూపాయల టర్నోవర్‌తో జరుగుతుంటాయి. బరిని బట్టి 1 లక్ష నుంచి 25 లక్షల వరకూ ఒక్కొక్క కోడి పందెం జరుగుతుంది.

# వైరాలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు స్వేట్టర్ల అందజేసిన వైరా పోలీసులు

### 40 మంది కార్మికులకు స్వేట్టర్లు పంపిణి

ఖమ్మంచలి తీవ్రత అధికముగా ఉన్న నేపథ్యంలో వైరా మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న 40 మందికి వైరా పోలీసుల ఆధ్వర్యంలో స్వేట్టర్లు అందజేశారు..ఈ సందర్భంగా వైరా పట్టణ ఎస్ఐ పుష్పాల రామారావు మాట్లాడుతూ తెల్లవారుజామున 4 గంటలకు విధులకు హాజరై విధులను శుభ్రపరుస్తూ ప్రజలను పరిశుభ్ర విధులగా తీర్చిదిద్దుతున్న పారిశుధ్య కార్మికులు చలిలో పడుతున్న బాధలను చూసి వారికీ స్వేట్టర్లు అందజేశామని ఎస్ ఐ రామారావు తెలిపారు.. ప్రస్తుతం చలి తీవ్రత అధికంగా ఉండటంతో కార్మికులు కొంత ఇబ్బందికి గురవుతు మనకు సేవలందిస్తున్నారని అన్నారు..పారిశుధ్య కార్మికుల పాత్ర అనిర్వచనీయమని అందులో మహిళా కార్మికుల సేవలు అసమాన్యమని అందుకే వీరికి చలి తీవ్రత దృష్ట్యా నూలు స్వేట్టర్లు అందిచామని తెలిపారు.తమ కష్టాన్ని గుర్తించి తమకు స్వేట్టర్లు అందించిన పట్టణ ఎస్ఐ పుష్పాల రామారావుకు మున్సిపాలిటీ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.

# రంగంలోకి గంటా వారసుడు...

విశాఖపట్టణం, డిసెంబర్ 8,: తెలుగుదేశం పార్టీలో చాలామంది సీనియర్ నేతలు ఉన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న నేతలు ఉన్నారు. అయితే అటువంటి వారిలో చాలామంది క్రియాశీలక రాజకీయాల నుంచి తప్పుకున్నారు. తమ వారసులకు అవకాశాలు ఇచ్చారు. ఒకరిద్దరు తప్ప మిగతా వారంతా తమ వారసులకు టిక్కెట్లు ఇప్పించుకుని గెలిపించుకోగలిగారు. అశోక్ గజపతి రోజు తో పాటు యనమల రామకృష్ణుడు లాంటి నేతలు తమ వారసులను రాజకీయాల్లోకి తెచ్చి సక్సెస్ అయ్యారు. వచ్చే ఎన్నికల్లో యనమల రామకృష్ణుడు లాంటి నేతలు సైతం తమ వారసులను పోటీ చేయించి క్రియాశీలక రాజకీయాల నుంచి తప్పుకోవాలని చూస్తున్నారు. అయితే ఆ జాబితాలోకి వచ్చారు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు. వచ్చే ఎన్నికల నాటికి క్రియాశీలక రాజకీయాల నుంచి గంటా తప్పుకుంటారని ప్రచారం సాగుతోంది. ఇటీవల తన పుట్టినరోజు వేడుకల్లో సైతం ఇదే తరహా సంకేతాలు ఇచ్చినట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో తన బదులు కుమారుడు గంటా రవితేజ పోటీ చేస్తారని గంటా శ్రీనివాసరావు సన్నిహితుల వద్ద తన మనసులో ఉన్న మాటను వ్యక్తం చేశారట. ఇప్పటికే అధినేత చంద్రబాబు సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం.ప్రకాశం జిల్లానుంచి వ్యాపారరీత్యా విశాఖలో అడుగుపెట్టారు గంటా శ్రీనివాసరావు. విశాఖ రాజకీయాల్లో తనదైన ముద్ర చాటుకుంటూ వస్తున్నారు. డబుల్ హ్యాట్రిక్ విజయం సాధించిన నేతగా కూడా గుర్తింపు పొందారు. ఒకసారి ఎంపీగా.. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చరిత్ర ఆయనది. ఒకచోట గెలిస్తే మరోసారి అక్కడ ఆయన ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేదు. అయితే ఇప్పుడు రెండోసారి ఆయన భీమిలి నుంచి గెలిచారు. అయితే సుదీర్ఘకాలం మంత్రిగా వ్యవహరించిన ఆయనకు సమీకరణలో భాగంగా ఈసారి అవకాశం లేకుండా పోయింది. చివరి నిమిషం వరకు భీమిలి సీటు ఇస్తారా? ఇవ్వరా? అనే అనుమానం ఉండేది. కానీ చంద్రబాబు ఆయనకు చివరి నిమిషంలో అవకాశం ఇచ్చారు. మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు పై పోటీ చేసిన గంటా ఏకంగా 90 వేలకు పైగా ఓట్ల తేడాతో గెలిచారు. దీంతో ఆయనకు మంత్రి పదవి ఖాయమని అంతా అంచనా వేశారు. కానీ వివిధ సమీకరణలో మాత్రం ఆయనకు చాన్స్ దక్కకుండా పోయింది.ప్రస్తుతం భీమిలి నియోజకవర్గంలో గంటా శ్రీనివాసరావు కంటే ఆయన కుమారుడు రవితేజ చాలా యాక్టివ్ గా ఉన్నట్లు తెలుస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే షాడో ఎమ్మెల్యే ఆయనేనని ప్రచారం జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో రవితేజ తో పోటీ చేయించాలని గంటా శ్రీనివాసరావు భావిస్తున్నారు. మొన్న ఆ మధ్యన లోకేష్ కు మద్దతుగా విశాఖ నగరవ్యాప్తంగా భారీ హోర్డింగులు ఏర్పాటు చేశారు. భవిష్యత్తులో లోకేష్ టీంలో గంటా రవితేజ ఉండబోతున్నట్లు ప్రచారం సాగుతోంది. దానికి తగ్గట్టుగానే గంటా రవితేజ ప్రమోట్ చేసే పనిలో పడ్డారు. అందులో భాగంగా ఇటీవల తన పుట్టినరోజు వేడుకల్లో సైతం కుమారుడు పోటీపై క్లారిటీ ఇచ్చేశారు గంటా. టిడిపి శ్రేణులు సైతం అందుకు ఫిక్స్ అయిపోయాయి కూడా.

# జాతీయనేతలు ఎవరు..

న్యూఢిల్లీ, డిసెంబర్ 8, (న్యూస్ పల్స్) జాతీయ రాజకీయాల్లో రాణించాలని, గుర్తింపు సాధించాలని చాలామంది నేతలు కోరుకుంటారు. అందులో సక్సెస్ అయ్యేది కొందరే. సాధారణంగా రాష్ట్రాల్లో రాజకీయం చేసేవారు కేంద్ర రాజకీయాలకు ఇష్టపడరు. కానీ తెలంగాణలో కేసీఆర్ వంటి వారు దేశ ప్రధాని అయిపోవాలని కలగన్నారు. చంద్రబాబు కంటే తన ఇమేజ్ ఎక్కువని భ్రమపడ్డారు. అయితే ఇలా జాతీయ రాజకీయాల్లోకి వెళ్లి గర్జించాలనుకున్న ఆయన తన కుమారుడి రాజకీయ భవిష్యత్తును ప్రమాదంలో పెట్టేశారు. కుమార్తెను కేంద్రమంత్రిగా చేసే అవకాశం వచ్చింది కానీ.. అదే కేంద్రంతో కయ్యానికి కాలు దువ్వారు. ఆమె జైలు జీవితానికి కారణం అయ్యారు. జైలు నుంచి వచ్చిన ఆమెను పార్టీ నుంచి బహిష్కరించారు.చంద్రబాబుకు ఇప్పుడే కాదు చాలాసార్లు జాతీయ రాజకీయాల్లో అవకాశం వచ్చింది. కానీ ఆయన మాత్రం రాష్ట్ర రాజకీయాల్లోనే ఉండాలని ఆసక్తి చూపారు. ఉమ్మడి ఏపీ లోను, నవ్యాంధ్రప్రదేశ్ లోను రాష్ట్రం మాత్రమే అభివృద్ధి చేయాలని కంకణం కట్టుకున్నారు. దేశ రాజకీయాల విషయంలో భ్రమ పడలేదు. 2018లో మోడీ నాయకత్వాన్ని వ్యతిరేకించి ఎన్డీఏ నుంచి బయటకు వచ్చారు. ఆ సమయంలో సైతం తానేదో ఈ దేశానికి ప్రధాని అయిపోతానని చెప్పలేదు. ఏపీకి తగు రీతిలో న్యాయం జరగలేదని మాత్రమే ఎదురు తిరిగారు. చంద్రబాబు ఎన్నడు నేల విడిచి సాము చేయలేదు. వాస్తవాన్ని గుర్తించి మాత్రమే రాజకీయాలు చేశారు.ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు అంటే చంద్రబాబు, రేవంత్, కెసిఆర్, జగన్మోహన్ రెడ్డి చుట్టూ నడిచాయి.

ఇందులో జాతీయ పార్టీగా ఉన్న కాంగ్రెస్ నుంచి ముఖ్యమంత్రి అయ్యారు రేవంత్ రెడ్డి. ఆయన విషయాన్ని పక్కన పెడదాం. ఎందుకంటే కాంగ్రెస్ జాతీయస్థాయిలో తమ పార్టీ వ్యవహారాలను చూసుకుంటుంది కాబట్టి. 2019లో బిజెపి పరోక్ష సహకారంతో అధికారంలోకి వచ్చారు జగన్. ఒకటి కాదు రెండు కాదు 22 ఎంపీ స్థానాలతో మంచి విజయం సాధించారు. బిజెపికి పరోక్షంగా సహకారం అందించారు. బిజెపి సహకారాన్ని తీసుకున్నారు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలను ఉత్సవ విగ్రహాలుగా మార్చేశారు. ఒకరిద్దరు ఎంపీలు తప్ప అందరూ డమ్మీలే. కెసిఆర్ పరిస్థితి కూడా అదే. తనను తాను రాజుగా ప్రకటించుకున్నారు. ఇతర రాజకీయ పార్టీలు, జాతీయ పార్టీలను శత్రువులుగా మార్చుకున్నారు.కానీ చంద్రబాబు అలా కాదు. జాతీయ రాజకీయాల్లో తనకంటూ ఒక ముద్ర చాటుకునే ప్రయత్నం చేశారే తప్ప.. తానే కింగ్ అని భావించలేదు.

అటల్ బిహారీ వాజ్పేయి హయాంలో జిఎంసి బాలయోగిని లోక్సభ స్పీకర్ గా ఎంపిక చేయడంలో చంద్రబాబు కృషి ఉంది. ఒక ఎర్రం నాయుడు, ఒక అశోక్ గజపతి రాజు,, ఓ సుజనా చౌదరి, ఓ రామ్మోహన్ నాయుడు, ఓ పెమ్మసాని చంద్రశేఖర్.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎంతోమంది కేంద్రమంత్రులు అయ్యారు టిడిపి హయాంలో. కానీ తన రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే జగన్మోహన్ రెడ్డి కేంద్ర పెద్దలతో సఖ్యత ఏర్పరచుకున్నారే తప్ప.. ఒక్కరంటే ఒక్కరికి రాజకీయ ప్రయోజనాలు కల్పించారా? కెసిఆర్ పరిస్థితి కూడా అదే. తాను ఒక సీనియర్ అని ఎక్కువగా విర్రవీగుతుంటారు. జాతీయస్థాయిలో ముద్రచాటి ఈ దేశానికి ప్రధాని అయిపోవాలని కలలు కన్నారు. సొంత కుమార్తెకు కేంద్రమంత్రి పదవి వచ్చే అవకాశం ఉన్న.. పొందలేకపోయారు కేసీఆర్. ఇలా ఎలా చూసుకున్నా కెసిఆర్, జగన్మోహన్ రెడ్డి కంటే చంద్రబాబు జాతీయ స్థాయిలో బలమైన ఉనికి చాటుకున్న వారే.

# కమలంలో కలకలం...

హైదరాబాద్, డిసెంబర్ 8, తెలంగాణలోని బీజేపీ ఎమ్మెల్యేలు కట్టుతట్టుతప్పుతున్నట్లు కనిపిస్తుంది. గతంలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా పార్టీకి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారు. ఆయనపై పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అయితే ఆయన ఎమ్మెల్యే పదవిపై మాత్రం స్పీకర్ కు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో రాజాసింగ్ ఎమ్మెల్యేగానే కొనసాగుతున్నారు. అదే సమయంలో ఆయన తన మాటలను వెనక్కు తీసుకోవడం లేదు. ఇటీవల జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల సందర్భంగా కూడా రాజా సింగ్ పార్టీకి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారు. కానీ ఆయన విషయంలో బీజేపీ ఏమీ చేయలేకపోతుందన్న వ్యవహారం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది.మరొకవైపు తాజాగా బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశంసించడం కూడా పార్టీలో చర్చనీయాంశమైంది. ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి వెంట పాయల్ శంకర్ ఆసాంతం ఉన్నారు. ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రి వెంట ఉండటం తప్పు కాదు. కానీ తర్వాత జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ప్రశంసల జల్లు కురిపించడమే ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. జాతీయ స్థాయిలో కాంగ్రెస్, బీజేపీ ఉప్పు నిప్పుగా ఉంటాయి. అలాంటిది బీజేపీ ఎమ్మెల్యేగా ఉండి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ నేతలు కూడా ప్రశంసించని రీతిలో పొగడ్తలు కురిపించడంపై పార్టీ రాష్ట్ర నేతలు కూడా సీరియస్ గా ఉన్నట్లు తెలిసింది.తన నియోజకవర్గానికి సంబంధించిన పనుల విషయంలో ముఖ్యమంత్రిని సభావేదికగా కోరవచ్చు. అంతే తప్ప బహిరంగ సభలో ముఖ్యమంత్రిపైనే సొంత పార్టీ నేతల కంటే ఎక్కువగా ప్రశంసించడం ఏంటన్న దానిపై ఇప్పటికే కొందరు నేతలు పాయల్ శంకర్ పై కేంద్ర నాయకత్వానికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఆయన మాట్లాడిన మాటలతో పాటు, పత్రికా క్లిప్పింగ్ లు కూడా జాతీయ నాయకత్వానికి పంపారని చెబుతున్నారు. పాయల్ శంకర్ మాత్రం ధీమాగా ఉన్నారు. రాజాసింగ్ నే ఏమీ చేయలేని పార్టీ నాయకత్వం తనను ఏమి చేస్తారన్న ధీమాలో పాయల్ శంకర్ ఉన్నట్లు కనపడుతుంది. మొత్తం మీద తెలంగాణీజేపీ ఎమ్మెల్యేలు కట్టుతప్పుతున్నారన్న కామెంట్స్ పార్టీ వర్గాల నుంచి వినిపిస్తుంది.

## వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను అడ్డగించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

ఖమ్మం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ తమ గ్రామం రాకుండా వెళ్ళిపోతున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను దాచాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అడ్డగించారు. మధ్యాహ్నం నుండి తమ గ్రామం వస్తారని ఎదురు చూస్తున్న ఎమ్మెల్యే తమ గ్రామం రాకుండా వెళ్లిపోవడంతో గ్రామస్తులు ఆగ్రహించారు. ప్రచారానికి తమ గ్రామం రాకపోతే పురుగుల మందు తాగి చచ్చిపోతామని బెదిరించారు. ప్రచారానికి అన్ని ఏర్పాట్లు చేశామని మధ్యాహ్నం నుండి ఎమ్మెల్యే కోసం ఎదురుచూస్తున్నామని గ్రామస్తుల ఆవేదన . ఎమ్మెల్యేకు గ్రామ పంచాయతీ ఎన్నికలు తలనొప్పిగా మారాయి. వైరా మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ రెబల్స్ బెడద ఎదురయింది. సర్పంచ్ అభ్యర్థులుగా ఒకే పార్టీ నుండి ఇద్దరు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు వేసారు. ఎమ్మెల్యేఎంత చెప్పినా వినకపోవడంతో రేపు ప్రచారానికి వస్తానని చెప్పి ఎమ్మెల్యకే వెళ్లిపోయారు.

# కేంద్ర మంత్రి రామ్మోహననాయుడు ఫెయల్యూరేనా



న్యూఢిల్లీ, డిసెంబర్ 8, ఇండిగో విమాన ప్రయాణికులకు ఇబ్బందులు కొనసాగుతున్నాయి. ఒక్కరోజే వెయ్యి విమాన సర్వీసులు రద్దుతో ప్రయాణికుల ఇబ్బందులు పడుతున్నారు.ఈరోజు కూడా ఇండిగో ఫ్లైట్ సర్వీసుల రద్దుతో ఎయిర్పోర్ట్లలో పడిగాపులు కాస్తూనే ఉన్నారు. ఈ నెల 15లోగా సమస్య పరిష్కారం ఇండిగో సీఈవో అవుతుందంటున్నారు. సిబ్బంది కొరతను దృష్టిలో పెట్టుకునే విమానాల్ని రద్దు చేశామని అన్నారు. సిస్టమ్ రీబూట్ వల్ల విమానాలు రద్దు చేయాల్సి వస్తుందని ఇండిగో సీఈవో తెలిపారు. అయితే ఈ వివాదం పౌరవిమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు మెడకు చుట్టుకునేలా కనిపిస్తుంది. ప్రధాని నరేంద్ర మోదీ సయితం ఈ పరిస్థితిపై సీరియస్ అయినట్లు తెలిసింది.పౌర విమానయాన శాఖలో డీజీసీఏ నిబంధనలను తెచ్చి ఏడాదవుతున్నప్పటికీ ఇండిగో సన్నద్ధతపై కనీసం అధికారులు దృష్టి పెట్టకపోవడంపై ప్రధాని మోదీ ఒకింత అసహనానికి గురయినట్లు చెబుతున్నారు. అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిసింది. పౌర విమానయాన శాఖను పర్యవేక్షిస్తున్న మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు కూడా దీనికి బాధ్యత తీసుకోవాలంటూ జాతీయ మీడియాలో హోరెత్తిపోతుంది. దీంతో ప్రధాని నరేంద్ర మోదీ నేరుగా రంగంలోకి దిగి కేంద్ర పౌరవిమాన యాన శాఖ అధికారులతో మాట్లాడినట్లు చెబుతున్నారు. జాతీయ మీడియాలో ప్రయాణికుల అవస్థలపై వరస కథనాలు రావడంతో కేంద్ర ప్రభుత్వం కూడా అప్రమత్తమై నష్ట నివారణ చర్యలు చేపట్టింది.ఇండిగో వివాదంపై ప్రత్యేకంగా కమిటీ వేసి విచారణకు ఆదేశించామని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ప్రయాణికులకు అత్యవసరంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, రేపు రాత్రి 8 గంటలలోపు రీఫండ్ చేయాలని ఇండిగోను ఆదేశించామని తెలిపారు.విమాన టికెట్ల ధరలు పెంచకూడదని ఆదేశాలు ఇచ్చామన్నార. కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని మంత్రి రామ్మోహన్ నాయుడు చెప్పారు. రైల్వేశాఖ ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసిందని, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. మొత్తం మీద ఇండిగో సంక్షోభం తెలుగుదేశం పార్టీకి చెందిన రామ్మోహన్ నాయుడు మెడకు చుట్టుకునేలా కనపడుతుంది. అయితే ఇండిగో కావాలనే చేసిందన్న అనుమానాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దీనిపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు కూడా ఆదేశించింది.

# కుళ్లుకుంటున్న ప్రపంచ మీడియా



న్యూఢిల్లీ డిసెంబర్ 8, (న్యూస్ పల్స్) అమెరికా భారత్పై టారిఫ్లు విధించి, రష్యాపై ఆంక్షలు విధిస్తున్న నేపథ్యంలో, రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్ పర్యటనకు వచ్చారు. రష్యా నుంచి అయిల్ కొనుగోలు కారణంగా అమెరికాకు సమస్యా.. లేక భారతే అమెరికాకు సమస్యగా మారిందా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే విషయమై తాజాగా రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా స్పందించారు. అసలు సమస్య ఏమిటని నిలదీశారు. రష్యా నుంచి భారత్ అయిల్ కొనడం తప్పయితే.. రష్యా నుంచి అమెరికా యురేనియం ఫ్యూయల్ కొనడం కూడా తప్పు కదా అన్ని ప్రశ్నించారు. దీనికి ట్రంప్ వద్ద సమాధానం లేదు.విదేశీ మీడియా, సామాజిక మాధ్యమాల్లో భారత్?రష్యా బంధం దృష్టాంతంమోదీ, పుతిన్ భేటీ సంగీతాన్ని విదేశీ పత్రికలు, కార్టూన్లు ప్రతికూలంగా సాంఘిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారు. రష్యా సోషల్ నెట్వర్క్లో కూడా ట్రంప్ను ప్రతినాయకుడిగా చూపించే పోస్టులు వ్యాప్తి చెందుతున్నాయి. ఈ చర్యలు భారత?రష్యా సఖ్యతకు వ్యతిరేకంగా ఇతర దేశాల ఆందోళనను ప్రతిబింబిస్తాయి.భారత్లో రష్యా అధ్యక్షుడు పుతిన్ పర్యటన వేళ పాకిస్తాన్ అరుణాచల్ ప్రదేశ్ను చైనా భాగంగా ప్రకటించి సంబంధ వివాదాలను పుట్టించాలని యత్నించింది. రక్షణ మంత్రి దర్శకత్వంలో భారతంలో పాకిస్తాన్ సింధ్ ప్రాంతం కలవ నాటకి సూచనలు వచ్చినప్పటికీ, పాకిస్తాన్ ఈ రంగంలో లాంటి చర్యలతో విభేదాల్ని ఆశ్చర్యపరుస్తోంది. చైనా భాగస్వామ్యంతో పాకిస్తాన్ ఈ అంశంలో ప్రాధాన్యత చూపిస్తూ భారత నీతులకు వ్యతిరేఖ పోలికలను ప్రేరేపిస్తోంది.భారత?రష్యా పరస్పర నమ్మకం, విశ్వాసం పెంపొందిస్తూ, రెండు దళాలు సత్సంబంధాలు మెరుగుపరచుకునేందుకు సంతకాలు చేసుకున్నాయి. ఉగ్రవాదంపై టోక రాష్ట్రాలతో కలిసి పోరాడడానికి వివరమైన ఒప్పందాలు జరిగాయి. మల్టీ పోలార్ విధానాన్ని సమర్థిస్తూ, విజన్ 2030 దిశగా వంద బిలియన్ డాలర్ల ఒప్పందాన్ని ఏర్పరచారు.రిలాస్ (రెసిప్రోకల్ సపోర్ట్ ఆఫ్ లాజిస్టికల్ ఎక్స్ఛేంజ్) ఒప్పందంపై చర్చలు జరుగుతున్నప్పటికీ ఇప్పటి దాకా సంతకాలు కాలేదు. ఈ సహకారాలతో భారత్, రష్యా రెండూ లాభాలు పొందాలని భావిస్తున్నారు. ప్రత్యేకంగా రష్యాకు భారత వనరులు అందించడం మరియు రష్యాకు తప్పకుండా ఫ్రీ వీసా అందించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.ఈ పరిణామాలు భారతదేశం, రష్యా మధ్య రాజకీయ, ఆర్థిక, సైనిక సంబంధాలను మరింత గాఢతరం చేస్తూ, వైశ్విక రాజకీయాల్లో వాటి స్థానాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయి. పక్కపక్కనే, సమీప ప్రాంతీయ దేశాలు, ముఖ్యంగా పాకిస్తాన్, ఈ బంధాన్ని వ్యతిరేకిస్తూ వ్యూహాత్మక ప్రతిస్పందనలు చూపిస్తున్నాయి.

# పాకిస్తాన్ కు చుక్కలు చూపిస్తున్న బెలూచిస్తాన్

న్యూఢిల్లీ, డిసెంబర్ 8, (న్యూస్ పల్స్) బలూచిస్తాన్.. పాకిస్తాన్ నుంచి విడిపోయి స్వతంత్రంగా ఉండాలని కోరుకుంటోంది. ఇది పాకిస్తాన్లో అతిపెద్ద రాష్ట్ర జనాభా తక్కువగా ఉన్నా.. విస్తీర్ణం పరంగా 45 శాతం ఉంటుంది. అభివృద్ధికి దూరంగా ఉంటున్న ఇక్కడి ప్రజలు స్వతంత్ర దేశం కోసం పోరాడుతున్నారు. పాకిస్తాన్ ప్రభుత్వంపై, సైన్యంపై బలూచ్ లిబరేసన్ ఆర్మీ(బీఎల్ఏ)పేరుతో తిరుగుబాటు చేస్తున్నారు. దాడులు చేస్తున్నారు. విధ్వంసం సృష్టిస్తున్నారు. తాజాగా గడచిని 27 గంటల్లో 48 దాడులు చేశారు. దీంతో పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆస్తులు ధ్వంసమయ్యాయి. కమ్యూనికేషన్ వ్యవస్థ ధ్వంసమైంది. 29 మంది పాకిస్తాన్ సైనికులు మరణించారు.ఇక పాకిస్తాన్లోని బలూచిస్తాన్లో అరుదైన మినరల్స్ కోసం అమెరికా, చైనా పోటీ పడుతున్నాయి. పాకిస్తాన్ సైనికుల అనుమతితో ఇరు దేశాలు మైనింగ్ నిర్వహిస్తున్నాయి. దీనికి సంబంధించిన ప్రధాన కార్యాలయంపై బలూచ్ యువతి ఆత్మాహుతి దాడి చేసింది. కీలక మినరల్స్ స్థావరం ధ్వంసమైంది. బీఎల్ఏ గెరిల్లా ఆర్మీ ఇద్దరు చైనీయులను కిడ్నాప్ చేసింది. మరో గని సమీపంలో 15 మందిని ఎత్తుకెళ్లారు. ఇక ఈ ఏడాది ఇప్పటి వరకు జఫర్ ఎక్స్ప్రెస్పై ఆరుసార్లు బీఎల్ఏ దాడి చేసింది.చైనా పాకిస్తాన్లో తమ పౌరుల భద్రతపై ఆందోళన వ్యక్తం చేసి ఏరియల్ సర్వేలు చేపట్టింది. పాకిస్తాన్ సైన్యం, ప్రభుత్వం అధికారిక ప్రకటనలు జారీ చేయకపోవడం ఆశ్చర్యకరం. సీపీఈసీ ప్రాజెక్టులపై దాడులు పాక్?చైనా సంబంధాలను ప్రభావితం చేస్తున్నాయి. మరోవైపు కిడ్నాప్ల వెనుక అమెరికా హస్తం ఉందని చైనా అనుమానిస్తోంది. పాకిస్తాన్ సహకారంతో ఈ కిడ్నాప్లు జరిగాయని భావిస్తోంది.బీఎల్ఏ చైనీయుల విడుదలకు డిమాండ్లు పెడుతోంది, పాకిస్తాన్ బలహీన స్థితిలోకి చిక్కుకుంది. ఈ సంఘటనలు బలూచిస్తాన్ విభజనవాదాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయి. మరోవైపు ఈ దాడులు, కిడ్నాప్లపై పాకిస్తాన్ ప్రభుత్వం, ఆర్మీ నుంచి ఎలాంటి ప్రకటన రావడం లేదు. నాయకులు మాట్లాడడం లేదు.

# కోయచలక లో మాజీ మంత్రి పువ్వాడ పర్యటన

ఖమ్మం రఘునాథపాలెం మండలం కొటపాడు, కోయచలక గ్రామంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పర్యగించారు. కోటపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. కోయచలక గ్రామంలో మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో పలు కుటుంబలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని పువ్వాడ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రఘునాథపాలెం మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రహదారుల్లో సరికొత్త శకం

హైదరాబాద్, డిసెంబర్ 8, తెలంగాణలో రవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు కీలకమైన హైదరాబాద్ – విజయవాడ నేషనల్ హైవే ను 8 లైన్ల రహదారిగా విస్తరించాలని ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఈ భారీ ప్రాజెక్టు అంచనా వ్యయం సుమారు రూ. 10,400 కోట్లుగా ఉంది. ప్రస్తుతం దీనికి సంబంధించి డీపీఆర్ తయారీ జరుగుతోంది. డీపీఆర్ ఖరారైన తర్వాత నిధులు మంజూరై.. నిర్మాణ పనులు వేగవంతం అవుతాయి. ఈ విస్తరణతో రెండు రాష్ట్రాల మధ్య ప్రయాణ సమయం తగ్గి, ట్రాఫిక్ రద్దీ సమస్య తీరుతుందని.. వాణిజ్య సంబంధాలు మెరుగుపడతాయని అధికారులు భావిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర రహదారుల రంగంలో సరికొత్త శకం మొదలుకానుంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిని.. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌ను కలిపే కీలకమైన 'జాతీయ రహదారి 65 (ఔఊ–65)'పై భారీ ప్రాజెక్టుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. రవాణా రంగానికి జీవనాడిగా భావించే హైదరాబాద్ – విజయవాడ నేషనల్ హైవేను ఏకంగా 8 లైన్ల రహదారిగా విస్తరించడానికి రంగం సిద్ధమవుతోంది. ఈ మెగా ప్రాజెక్టు అంచనా వ్యయం దాదాపు రూ. 10,400 కోట్లుగా ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం నాలుగు లైన్లుగా ఉన్న ఈ రహదారిని ఎనిమిది లైన్ల వరకు విస్తరించడం ద్వారా ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. అంతేకాక.. ఈ మార్గంలో తరచూ ఎదురయ్యే ట్రాఫిక్ రద్దీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది.ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించి వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక సిద్ధమవుతోంది. డీపీఆర్ ఖరారు అయిన వెంటనే.. జాతీయ రహదారుల సంస్థ (ఔఊంఎ) లేదా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధుల మంజూరు చేయడంతో... సాంకేతిక ఆమోదం లభిస్తుంది. సాంకేతిక అనుమతులు లభించిన వెంటనే.. ప్రాజెక్టును టెండరింగ్ ప్రక్రియ ద్వారా నిర్మాణ సంస్థలకు అప్పగిస్తారు. ఆ తర్వాత.. భూసేకరణ వంటి అంశాలను పూర్తి చేసి యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు మొదలుపెట్టనున్నారుఇదిలా ఉండగా.. తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ (ఖీడః) నూతన ప్రాజెక్టుల నిర్మాణంలో రికార్డులను సృష్టిస్తూ వేగంగా దూసుకుపోతోంది. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలను సైతం హైదరాబాద్‌తో అనుసంధానించాలనే లక్ష్యంతో కొత్త జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల నిర్మాణాలను, ఉన్న రహదారుల విస్తరణ పనులను వేగవంతం చేస్తున్నారు. హైదరాబాద్ – విజయవాడ కారిడార్ విస్తరణతో ఈ మార్గంలో పరిశ్రమలు, లాజిస్టిక్స్ హబ్‌లు మరియు ఇతర వ్యాపార కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉంది. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, ఉపాధి అవకాశాల కల్పనకు దోహదపడుతుంది.ఎనిమిది లైన్ల రహదారి వలన హైదరాబాద్ నుండి విజయవాడకు ప్రయాణించే ప్యాసింజర్ వాహనదారులు, అలాగే వస్తు రవాణా చేసే లారీలు వేగంగా.. సురక్షితంగా గమ్యస్థానాన్ని చేరుకోగలుగుతారు. తద్వారా.. ఇరు రాష్ట్రాల మధ్య వాణిజ్య సంబంధాలు మరింత మెరుగుపడతాయి.

# కోతుల సమస్యకు పరిష్కారం

హైదరాబాద్, డిసెంబర్ 8, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రైతులను ఇబ్బంది పెడుతున్న కోతుల బెడద సమస్యకు వినూత్న పరిష్కారంతో ముందుకు వచ్చారు. "రైతుల కోసం.. కోతులను పట్టుకుందాం" అనే నినాదంతో ఆయన ఒక ప్రత్యేక వాహనాన్ని రూపొందించారు. ఈ వాహనం గ్రామాల్లోకి వెళ్లి కోతులను బంధిస్తుంది. గత పదేళ్లలో ప్రభుత్వం కోతుల సమస్యను పరిష్కరించలేకపోయిందని విమర్శించిన ఎంపీ, ఈ ప్రత్యేక వాహనం ద్వారా పట్టుకున్న కోతులను వికారాబాద్ జిల్లా పరిధిలోని అటవీ ప్రాంతాల్లో వదిలివేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఎంపీ తీసుకున్న ఈ చర్యపై ప్రజల నుంచి ప్రశంసలు వస్తున్నాయితెలంగాణ రాష్ట్రంలో రైతులను, ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్న కోతుల బెడద సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడానికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఒక వినూత్నమైన ఆలోచనతో ముందుకు వచ్చారు. "రైతుల కోసం.. కోతులను పట్టుకుందాం" అనే నినాదంతో ఆయన ప్రారంభించిన ఈ ప్రత్యేక కార్యక్రమంపై స్థానిక ప్రజల నుంచి, ముఖ్యంగా రైతుల నుంచి విశేష ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. కోతుల సమస్య దేశవ్యాప్తంగా ఉందని... తాను పార్లమెంట్‌లో కూడా ఈ అంశాన్ని ప్రస్తావించినా.. ఏ శాఖ కూడా దీనిపై చర్యలు తీసుకుంటామని చెప్పలేదని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణలో దాదాపు 30 లక్షలకు పైగా కోతులు ఉన్నాయని అంచనా. గత పదేళ్లలో (2014 నుంచి) రెండు ప్రభుత్వాలు కేవలం వందల్లో మాత్రమే కోతులను పట్టుకోగలిగాయని.. ఇది సమస్య తీవ్రతకు నిదర్శనమని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వాలు సమస్యను పట్టించుకోకపోవడంతో.. తానే స్వయంగా రంగంలోకి దిగి ఈ సమస్య పరిష్కారానికి ఒక ప్రత్యేక వాహనాన్ని రూపొందించినట్లు వివరించారు.ఈ ప్రత్యేక వాహనం వికారాబాద్ జిల్లా కేంద్రంలో ప్రారంభించబడింది. ఈ వాహనం కోతుల బెడద ఎక్కువగా ఉన్న గ్రామాల్లోకి వెళ్లి శాస్త్రీయ పద్ధతిలో కోతులను బంధిస్తుంది. పట్టుకున్న కోతులను జిల్లా కలెక్టర్ సూచించిన విధంగా అటవీ ప్రాంతాల్లో సురక్షితంగా వదిలివేస్తామని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం రైతాంగానికి ఎంతో ఊరట కలిగించే అంశంగా మారింది. కోతులు పంటలను, పండ్లను నాశనం చేయడంతో రైతులు భారీగా నష్టపోతున్నారు.వ్యక్తిగతంగా ఒక ప్రజాప్రతినిధి ఈ సమస్యను పరిష్కరించడానికి ముందుకు రావడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే.. కొంతమంది రైతులు గతంలో కూడా ప్రైవేట్ వ్యక్తులు డబ్బులు తీసుకుని ఇలా కోతులను పట్టినప్పటికీ.. కొన్ని రోజులకే మరో కోతుల గుంపు గ్రామంలోకి వస్తోందని వాపోతున్నారు. ఈ నేపథ్యంలో.. ఎంపీ తీసుకున్న ఈ చర్య కోతుల సంఖ్యను నియంత్రించడానికి, బెడదను శాశ్వతంగా నివారించడానికి ఎంతవరకు దోహదపడుతుందో చూడాలి. కోతులను బంధించిన తర్వాత వాటిని వదిలే అటవీ ప్రాంతాల్లో తగినంత ఆహారం, ఆవాసం ఉండేలా చూసుకోవడం కూడా ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు.

# ఫ్యూచర్ సిటీలో ఇంటర్నేషనల్ స్టేడియం...

హైదరాబాద్, డిసెంబర్ 8, విజన్–2047 పేరుతో రూపొందిస్తున్న అభివృద్ధి ప్రణాళికలో, హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి మెట్రోపాలిస్‌గా తీర్చిదిద్దడానికి క్రీడా మౌలిక సదుపాయాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ బృహత్తర ప్రణాళికలో భాగంగా.. నగర శివారులో అంతర్జాతీయ క్రీడా ప్రమాణాలకు అనుగుణంగా భారీ నిర్మాణాలను చేపట్టడానికి రూపకల్పన చేశారు.రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను కేవలం ఆర్థిక కేంద్రంగానే కాక, వినోదం.. క్రీడలకు కేంద్రంగా మార్చాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ డిస్ట్రిక్ట్‌లో ముఖ్యంగా రెండు భారీ క్రీడా ప్రాజెక్టులను నిర్మించనున్నారు.అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం: దేశంలోనే అత్యాధునికమైన, ప్రపంచ స్థాయి మ్యాచ్‌లు నిర్వహించేందుకు వీలుగా 100 ఎకరాల విస్తీర్ణంలో ఒక అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంను నిర్మించాలని నిర్ణయించారు. ఈ స్టేడియం నిర్మాణం పూర్తయితే.. హైదరాబాద్‌లో రెండు అంతర్జాతీయ స్టేడియాలు (ఉప్పల్ రాజీవ్ గాంధీ స్టేడియంతో పాటు) ఉంటాయి.గోల్ఫ్ కోర్స్: ప్రముఖ క్రీడలలో ఒకటైన గోల్ఫ్ క్రీడను ప్రోత్సహించేందుకు 18 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఒక గోల్ఫ్ కోర్స్‌ను కూడా ఇదే ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్‌లో ఏర్పాటు చేయనున్నారు. ఇది నగరంలో గోల్ఫ్ క్రీడాభిమానులకు, అంతర్జాతీయ స్థాయి టోర్నమెంట్‌లకు దోహదపడుతుంది.ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్‌లో ఈ క్రీడా సదుపాయాలతో పాటు వినోదాత్మక అంశాలను కూడా జోడించారు. ఈ ప్రాంతం 15 వేల ఎకరాల రిజర్వ్ ఫారెస్ట్‌కు ఆనుకుని ఉండటం వల్ల.. పర్యావరణపరంగానూ ప్రాముఖ్యత సంతరించుకుంది.ఈ డిస్ట్రిక్ట్‌లో క్రీడా మైదానాలతో పాటు.. థీమ్ పార్కులు, రిసార్టులు, రాజీవ్ జూలాజికల్ పార్కును కూడా ఏర్పాటు చేయనున్నారు. ఇది హైదరాబాద్‌కు వినోద, పర్యాటక రంగంలో కొత్త ఆకర్షణను తీసుకురానుందిఈ క్రీడా, వినోద కేంద్రం మొత్తం ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న నెట్–జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీ లో భాగంగా ఉంటుంది. మొత్తం 765 చదరపు కి.మీ. విస్తీర్ణంలో, 30 వేల ఎకరాల్లో 'వర్క్, లివ్, లెర్న్ అండ్ ప్లే' సూత్రాలతో ఈ నగరం అభివృద్ధి చెందుతుంది. ఈ విధంగా.. అంతర్జాతీయ క్రీడా వేదికలు భవిష్యత్తు నగరంలో అంతర్భాగంగా ఉండబోతున్నాయి.

# వెన్యూకు ట్రంప్ పేరు

హైదరాబాద్, డిసెంబర్ 8, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' సందర్భంగా హైదరాబాద్‌లోని కీలక రోడ్లకు ప్రముఖుల పేర్లు పెట్టాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఫ్యూచర్ సిటీ ప్రధాన రహదారికి రతన్ టాటా పేరు, యూఎస్ కాన్సులేట్ రోడ్డుకు 'ప్రెసిడెంట్ ట్రంప్ ఎవెన్యూ'గా నామకరణం చేయనున్నారు. అలాగే.. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాల పేర్లతోనూ జంక్షన్లకు పేర్లు పెడతారు. ఈ సందర్భంగా చార్మినార్, కాచిగూడ రైల్వే స్టేషన్‌పై ప్రత్యేక లైటింగ్ ప్రొజెక్షన్ ఏర్పాటు చేసి తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శించనున్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నేపథ్యంలో మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. అంతర్జాతీయ ప్రముఖులు, పెట్టుబడిదారులను ఆకర్షించే విధంగా.. హైదరాబాద్‌లోని కీలకమైన రహదారులకు ప్రఖ్యాత వ్యక్తులు, సంస్థల పేర్లు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా తెలంగాణను ప్రపంచ పటంలో నిలబెట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.హైదరాబాద్‌ను ప్రపంచంతో అనుసంధానించే క్రమంలో... వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన ప్రముఖుల పేర్లను రోడ్లకు పెట్టడం ద్వారా వారి కృషిని గౌరవించడంతో పాటు.. నగరానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఫ్యూచర్ సిటీ లోని ప్రధాన రహదారికి ప్రముఖ పారిశ్రామికవేత్త, దార్శనికుడు రతన్ టాటా పేరు పెట్టాలని నిర్ణయించారు. ఇది దేశ ఆర్థికాభివృద్ధికి ఆయన చేసిన సేవలకు నివాళిగా నిలుస్తుంది.అమెరికా దేశానికి చెందిన ప్రముఖులను గౌరవించే విధంగా.. యూఎస్ కాన్సులేట్ వెళ్లే రహదారికి 'ప్రెసిడెంట్ ట్రంప్ ఎవెన్యూ'గా నామకరణం చేయనున్నారు. నగరంలో సాంకేతిక రంగానికి ఉన్న ప్రాధాన్యతను చాటి చెప్పేలా మరికొన్ని కీలక ప్రాంతాలకు ప్రముఖ టెక్నాలజీ సంస్థల పేర్లు పెట్టాలని నిర్ణయించారు. ఇందులో గూగుల్ స్ట్రీట్, మైక్రోసాఫ్ట్ , విప్రో జంక్షన్ల పేర్లు ప్రముఖంగా ఉన్నాయి. ఈ పేర్లకు సంబంధించి అనుమతి కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర విదేశాంగ శాఖకు , అమెరికా రాయబార కార్యాలయానికి త్వరలో లేఖ రాయనుంది.గ్లోబల్ సమ్మిట్‌కు ప్రపంచం నలుమూలల నుంచి రానున్న అతిథులను ఆకట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ప్రతి అంశంలోనూ తెలంగాణ సాంస్కృతిక వైభవం కనిపించేలా ప్రణాళికలు రచించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చారిత్రక చిహ్నాలైన చార్మినార్ , కాచిగూడ రైల్వే స్టేషన్ భవనంపై ప్రత్యేక లైటింగ్ ప్రొజెక్షన్ ఏర్పాటు చేసి.. రాష్ట్ర గొప్ప సంస్కృతిని అతిథులకు చూపించనున్నారు.సచివాలయం వద్ద అద్భుతమైన త్రీడీ ప్రొజెక్షన్ మ్యాపింగ్ ద్వారా రాష్ట్రం సాధించిన అభివృద్ధి తీరు, భవిష్యత్ లక్ష్యాలను ఆకర్షణీయంగా ప్రదర్శించనున్నారు. 'రైజింగ్ తెలంగాణ – 2047' లక్ష్యాలు అందరికీ అర్థమయ్యే రీతిలో ఈ డిస్‌ప్లేలు ఉండనున్నాయి

## జవహర్ నగర్ లో రియల్టర్ హత్య

మేడ్చల్ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫోస్టర్ బిల్లా బాంగ్ స్కూల్ సమీపంలో రియాల్టర్ వ్యాపారి రత్నం హత్యకు గురయ్యారు. రత్నం నబైక్ పై వెళుతుండగా ప్లాన్ ప్రకారం బైక్ పై వెంబడించిన గుర్తు తెలియని వ్యక్తులు వేట కత్తి, వెపన్ తో షూట్ చేసి మరి అతి కిరాతకంగా నడిరోడ్డుపై దారుణానికి పాల్పడ్డారు. స్థానికుల సమాచారం మేరకు చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# నల్గొండలో హనీ ట్రాప్...

నల్గొండ, డిసెంబర్8, సాధారణంగా మగాళ్ళకు మద పిచ్చి ఉంటుంది అంటారు. ఆడవాళ్ళు కనిపిస్తే చాలు అనుభవించాలనే కోరిక వారిని భూమ్మీద నిలబడనీయకుండా చేస్తుంది అంటారు . ఇటువంటి వారి వల్లే ఆడవారిపై అఘాయిత్యాలు జరుగుతుంటాయి. ఆమెది ఉమ్మడి నల్గొండ జిల్లా. ఉమ్మడి జిల్లాలో గత కొన్ని రోజులుగా పోలీసుల కు హనీ ట్రాప్ ఫిర్యాదులు 30వరకు రాగా, ఫిర్యాదు చేయని బాధితులు చాలామందే ఉన్నారని సమాచా రం. ఈ వలలో చిక్కుకున్న వారిలో యాదాద్రి జిల్లాకు చెందిన ఓ ఉద్యోగ సంఘం నేత ఉండగా, జిల్లా కేంద్రానికి చెందిన ఓ వ్యాపారి రూ.3లక్షల వరకు కిలాడీకి చెల్లించాడు. ఇటీవల సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెం దిన ఇద్దరు పిల్లల తండ్రి కూడా ఈ వలలో చిక్కుకొని చివరికి పోలీసులను ఆశ్రయించాడు.లక్షలకు లక్షల కొట్టేసిన ఈ కి లేడి భారీగా ఆస్తులు సంపాదించినట్టు సమాచారం.

ఒక పకడ్బందీ ప్రణాళికతోనే ఆమె ఈ వలపు వల విసిరినట్టు తెలుస్తోంది.. ఈమె చేతిలో మోసపోయిన చాలా మంది రాజకీయ నాయకులు హయత్ నగర్ పోలీసులను ఆశ్రయిస్తున్నట్టు సమాచారం. ఆమె వద్ద నుంచి పోలీసులు కొన్ని కీలక వీడియోలను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.వివాహం జరిగిన తొలి రోజుల్లో భర్తతో బాగానే ఉండేది. ఆ తర్వాతే ఆమె వలపు వలలు విసరడం మొదలుపెట్టింది. పురుషుల సెల్ నంబర్‌కు మహిళలు, మహిళల నంబర్‌కు పురుషులు వాట్సప్, గూగుల్ డ్యుయో ఇతర మాధ్యమాల ద్వారా వీడియో కాల్ చేస్తారు. ఎవరో తెలిసిన వారుగా భావించి వీడియో కాల్‌కు కనెక్ట్ అవ్వగానే అవతలి వ్యక్తి నగ్నంగా కనిపిస్తారు. ఇదేంటని మనం కాల్ కట్‌చేసినా జరగాల్సిందంతా జరిగిపోతుంది. నగ్నంగా ఉన్న వ్యక్తి మన వీడియో అత డి మొబైల్‌లో కనిపించగానే స్క్రీన్ షాట్ తీస్తారు. ఆ స్క్రీన్ షాట్‌లో మన ముఖం పూర్తిగా, ఒక మూ లకు అతడు లేదా ఆమె చిత్రం చిన్నగా నగ్నం గా కనిపిస్తుంది. మరికొన్ని ఉదాంతాల్లో సెల్ ఫోన్‌కు ఫ్రెండ్ రిక్వెస్ట్ లింక్ వస్తుంది. దీన్ని క్లిక్ చేయగానే అవతలి వైపు నుంచి కలుపుగోలుగా, స్నేహపూర్వకంగా మాట్లాడే మహిళ లేదా పురుషులు లైన్‌లోకి వస్తారు. వీడియో చాటింగ్ చేస్తారు. మత్తెక్కించే మాటలతో ఆర్థిక స్థోమత తెలుసుకోవడంతో పాటు సన్నిహితుల పేర్లు, వారి వాట్సప్ నంబర్లు అడిగి తెలుసుకుంటారు. చివరికి ఆ కిలాడీల మోజులోపడి ఇరువైపులా న్యూడ్ చాటింగ్‌కు సిద్ధమవుతారు. అయితే వారు ప్రతీ ఆడియో, వీడియో చాటింగ్‌ను రికార్డ్ చేస్తారు. ఇదేమీ తెలియని ఇవతలివారు చాటింగ్‌లో మితిమీరిన స్వేచ్ఛను ప్రదర్శిస్తారు. న్యూడ్ చాటింగ్ అనంతరం ఆ కిలాడీలు అసలైన వల విసురుతారు.

వీడియో కాలింగ్ ద్వారా, ఫ్రెండ్ రిక్వెస్ట్ లింక్ ద్వారా చేసిన చాటింగ్ ఫొటోలను పోస్ట్‌చేసి అడిగినంత ఇవ్వాలని డిమాండ్ చేస్తారు. లేదంటే వాటిని సోషల్ మీడియాలో పెడతామని, వలపు మోజులో ఇచ్చిన సన్నిహితుల వాట్సప్ నంబర్లకు కూడా పోస్ట్‌చేస్తామని బెదిరిస్తారు.

అడిగినంత డబ్బును ఫోన్‌పే, గూగుల్‌పే ఇతర మాధ్యమాల ద్వారా పంపాలని డిమాండ్ చేస్తారు. ఇవతలి వారి ఆర్థిక స్థోమత, మాట్లాడే తీరు ఆధారంగా వసూలు చేసి విడిచిపెడతారు. డబ్బు ఇచ్చుకోలేని వారికి నరకం చూపిస్తారు. దీంతో ఎదుర్కొంటున్న సమస్యను ఇతరులకు చెప్పలేక, పోలీసులకు ఫిర్యాదుచేస్తారమోననే భయంతో కిలాడీలు అడిగినంత ఇచ్చుకునే స్థోమతలేక మానసిక ఒత్తిడికి గురవుతుంటారుచాలా మందితో సన్నిహిత సంబంధాలను పెట్టుకుంది.. ఈ విషయం మొదటి భర్తకు తెలియడంతో ఆమెకు విడాకులు ఇచ్చాడు.మొదటి భర్త విడాకులు ఇవ్వడంతో కొద్దిరోజుల వరకు ఆమె బయటికి రాలేదు.. ఆ తర్వాత సూర్యాపేట జిల్లా పరిధిలో పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు దగ్గర అయింది.. అతడిని రెండవ పెళ్లి చేసుకుంది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ ను చేస్తున్నప్పటికీ సదరు లేడి కామ క్రోదాన్ని అణుచుకోలేకపోయింది. చివరికి సంత పనుల కోసం వచ్చే కారు డ్రైవర్ ను కూడా మభ్యపెట్టి.. అతని వద్ద లక్షలు కాజేసిందంటే.. ఆమె కోరికలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. డ్రైవర్ తోని ఆమె ఆగిపోలేదు. చాలామంది రాజకీయ నాయకులు, పోలీసు అధికారులపై వలపు వల విసిరింది ఆ లేడి.

వారితో సన్నిహితంగా ఉంటూనే ఆ దృశ్యాలను రహస్యంగా వీడియో తీసేది. ఆ వీడియోలను బయటపెడతానని వారిని బెదిరించేది. ఈ లేడి ట్రాప్ లో ఎంతో మంది రాజకీయ నాయకులు, పోలీసు అధికారులు పడ్డారు. లక్షలకు లక్షలు కోల్పోయారు..ఇప్పటికే ఈ మహిళపై రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఎనిమిది కేసులు నమోదయ్యాయి. ఈవిడ గారి వ్యవహార శైలి చూసి.. సదరు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ దూరం పెట్టాడు. ఈ కి లేడిని హయత్ నగర్ పోలీస్ అధికారులు అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది.లక్షలకు లక్షల కొట్టేసిన ఈ కి లేడి భారీగా ఆస్తులు సంపాదించినట్టు సమాచారం. ఒక పకడ్బందీ ప్రణాళికతోనే ఆమె ఈ వలపు వల విసిరినట్టు తెలుస్తోంది..

ఈమె చేతిలో మోసపోయిన చాలా మంది రాజకీయ నాయకులు హయత్ నగర్ పోలీసులను ఆశ్రయిస్తున్నట్టు సమాచారం. ఆమె వద్ద నుంచి పోలీసులు కొన్ని కీలక వీడియోలను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.


# శివారు ప్రాంతాల్లో కనిపించని హడావిడి

హైదరాబాద్, డిసెంబర్ 8, రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ఎన్నికల కోలాహలం నెలకొనగా మేడ్చల్ జిల్లాలో మాత్రం రాజకీయ నిశ్శబ్దం ఏర్పడింది. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడడంతో ఆశావహులు ఉత్సాహంగా బరిలో నిలిచి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటుండగా, మేడ్చల్ జిల్లా నాయకులు నిరుత్సాహంతో ఉన్నారు.

మేడ్చల్ హైదరాబాదు జిల్లాల్లో పంచాయతీలు లేనందున ఎన్నికల సందడి లేదు. ఎన్నికల నియమావళి కూడా అమలులో లేదు. జిల్లాలో గతంలో 61 గ్రామపంచాయతీలు, ఐదు మండలాలు ఉండేవి.వీటన్నింటినీ సమీప మున్సిపాలిటీలలో విలీనం చేశారు. కొత్తగా మూడు మున్సిపాలిటీలు ఏర్పాటు చేశారు. తాజాగా ఔటర్ రింగ్ రోడ్డు లోపల, ఆనుకుని ఉన్న మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేశారు. దీంతో జిల్లాలోని నిజాంపేట్, బోడుప్పల్, పీర్జాదిగూడ, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లు, మేడ్చల్, గుండ్ల పోచంపల్లి, దుండిగల్, కొంపల్లి, తూముకుంట, దమ్మగూడ, నాగారం, ఘటకేసర్, పోచారం మున్సిపాలిటీలు జిహెచ్ఎంసి లో విలీనమయ్యాయి.

కొత్తగా ఏర్పడిన ఎల్లంపేట, అలియాబాద్, మూడు చింతలపల్లి మున్సిపాలిటీలు మాత్రమే మిగిలాయి. రాజకీయ నాయకులుగా ఎదగడానికి వార్డు మెంబర్, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటిసి, పట్టణాలలో కౌన్సిలర్ పదవులు తొలిమెట్టుగా భావిస్తారు. స్థానిక సంస్థల వల్ల అనేకమందికి పదవులు లభిస్తాయి. జి హెచ్ ఎం సి లో మున్సిపాలిటీలు విలీనం వల్ల ఆశావహుల అవకాశాల మీద దెబ్బ పడింది. గతంలో ఒక మునిసిపాలిటీలో 30 వార్డులు ఉండటం వల్ల 30 మందికి పదవులు లభించేవి.అదనంగా కో ఆప్షన్ పదవులు కూడా వచ్చేవి. కానీ గ్రేటర్ హైదరాబాదులో విలీనంతో కేవలం ఇద్దరు ముగ్గురికి మాత్రమే పదవులు వచ్చే అవకాశం ఉంటుంది. కిందిస్థాయి వారికి పదవులు వచ్చే అవకాశం ఉండదు. డబ్బున్న వారికి మాత్రమే పోటీ చేయడానికి అవకాశం దక్కుతుంది. ప్రస్తుత తాజా పరిస్థితుల్లో రాజకీయ నాయకులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు, జిహెచ్ఎంసిలో మున్సిపాలిటీలు విలీనం ఒకేసారి జరగడంతో రాజకీయ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసిలో, మున్సిపాలిటీలలో తమ గ్రామాలను విలీనం చేయకుంటే ప్రస్తుతం తమ గ్రామాలలో కూడా ఎన్నికల సందడి ఉండేదని ఆయా గ్రామాల ప్రజలు అభిప్రాయపడుతున్నారు.పంచాయతీలు, పరిషత్తులు, మున్సిపాలిటీలు రద్దుచేసి తమ అవకాశాలను ప్రభుత్వం దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మారుమూల ప్రాంతాలను జిహెచ్ఎంసిలో విలీనంతో ఒరిగేదేమీ లేదని అంటున్నారు.

# నేడు అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం




అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం డిసెంబరు 9న జరుపుకుంటారు. దీనిని 2003 అక్టోబరు 31 న ఐక్యరాజ్యసమితి నిర్వహించిన "అవినీతి వ్యతిరేక సదస్సు" ద్వారా నిర్ణయించారు. అవినీతి ప్రభావం అవినీతి కారణంగా పేద ప్రజల జీవన ప్రమాణాలు మరింతగా దిగజారుతాయి. దారిద్ర్యం, వివిధ రంగాల్లో అస్థిరత పెరిగిపోతాయి. అంతిమంగా అది మౌలిక వసతుల వైఫల్యానికి, రాజ్య వైఫల్యానికి దారి తీస్తుంది. ప్రభుత్వాలు, ప్రయివేటు సంస్థలు, ఎన్జీవోలు, మీడియా, వ్యక్తులు కలసికట్టుగా అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పాలుపంచుకోవాల్సి ఉంది. అవినీతి వల్ల మానవ హక్కుల ఉల్లంఘనలు, మార్కెట్ అనిశ్చితి, జీవన ప్రమాణాల నాణ్యంలో క్షీణత లాంటివి చోటు చేసుకుంటాయి. వ్యవస్థీకృత నేరాలు పెరిగిపోతాయి. కోర్టుల్లో ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేయడం, హక్కుల కమిషన్లను ఆశ్రయించడం, ఇంటర్నెట్, టీవీ, ప్రింట్ మీడియాను ఆశ్రయించడం, సమాచార హక్కు చట్టం కింద సమాచారం కోరడం వంటి వాటి ద్వారా అవినీతిని కొంతమేరకైనా తగ్గించవచ్చు. యాంటీ కరెప్షన్ సంస్థలు ఏర్పాటు చేయడం, రాజకీయ పక్షాలకు నిధులు అందించడం లో, పాలనావ్యవహారాల్లో పారదర్శకత పెంచడం, ప్రతిభ, సామర్థ్యం లాంటి అంశాల కారణంగా నియామకాలు, ప్రమోషన్లు చేపట్టడం లాంటి చర్యలు తీసుకోవాలని ఈ రంగంలో నిపుణులు సూచిస్తున్నారు. అనుమానాస్పద లావా దేవీలను గుర్తించడం, వివిధ దేశాలు పరస్పరం సహకరించు కోవడం, అన్ని రంగాల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం లాంటి వాటి ద్వారా అవినీతిని కొంతమేరకు తగ్గించవచ్చు. ఎన్నికల రాజకీయ వ్యవస్థలో అవినీతి తొలగించేందుకు సంస్కరణలు చేపట్టాలి. ప్రతీ కార్యాలయంలో సేవల వివరాలు అవి పొందే విధి విధానాలు ఏ పని ఎన్నిరోజుల్లో చేస్తారో వివరించే ఫిజికల్ చార్టర్‌లు చాలా శాఖల్లో ప్రకటించారు. వీటిని సక్రమంగా అమలుజరిగేలా కార్యాచరణ ఉండాలి. పారదర్శకతకోసం సమాచార హక్కు చట్టం ద్వారా పూర్తి సమాచారం ప్రజలకు తెలుసుకునే వీలు కలిగింది. దీన్ని సక్రమంగా వినియోగించుకుంటే అవినీతి దూరమవుతుంది. కేంద్రీకృత పాలన అవినీతికి మూలమైంది. దీనికి విరుగుడుగా అధికార వికేంద్రీకరణ జరగాల్సి ఉంది. జవాబుదారీతనంతో స్థానిక ప్రభుత్వాలు సాధించాలి. మనదేశాన్ని మనమే రక్షించుకునే దిశగా ప్రతీఒక్కరూ అవినీతికి వ్యతిరేకంగా ప్రతిన బూనాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి.

**వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్.**

**వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా పోలీసుల ఫ్లాగ్ మార్చ్.**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఆదేశాలతో వేములవాడ మండలంలోని వట్టెంల గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ.**



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** డిసెంబర్ 11వ తేదీ రోజున జరగబోయే పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రజలంతా హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేసినట్లు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.
ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజలలో ఆత్మ స్థైర్యాన్ని నింపేందుకే పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం, నగదు మరి ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభ పెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియామావళి ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఈ సందర్భంగా వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి విభేదాలు సృష్టించవద్దు అని ఎలాంటి ప్రలోభాలకు లొంగవద్దని ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు ప్రతి ఓటరు నియమావళిని తప్పక పాటించాలని సూచించారు. ముఖ్యంగా పాటించవలసిన నిబంధనలు, ఉల్లంఘిస్తే ఎదురయ్యే పరిణామాలను ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల పేరుతో గ్రామాలలో వర్గాలు లేదా విభేదాలు సృష్టించిన పూర్తిగా చట్ట విరుద్ధం, సామరస్య వాతావరణని కాపాడాలి. ఓటర్లు మద్యం, నగదు, ఉచితల పంపిణీ లాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఉండాలని కోరారు. ఇటువంటి పంపిణీకి పాల్పడే వారిపై, ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో ఎవరైనా ఎన్నికల సందర్భంలో విద్వేషపూరిత పోస్టులు లేదా అభ్యంతర కంటెంట్ ను షేర్ చేస్తే, వారిపై వెంటనే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నిష్పక్షపాతంగా,భయం లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్ఐ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల నియామావళి పటిష్టంగా అమలయ్యేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనవసరంగా కేసులు చేసుకొని భవిష్యత్తులో ఇబ్బంది పడకూడదని సూచించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సై వెంకట్రాజం, బోయినపల్లి ఎస్సై రమాకాంత్, ఆర్ఎస్ఐ శ్రీనివాస్ మరి జిల్లా పోలీస్ సిబ్బంది, హోంగార్డ్స్ తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో వసతుల ను పరిశీలించిన ఇంచార్జ్ కలెక్టర్.

**పోస్టల్ బ్యాలెట్ కేంద్రం తనిఖీ.**

**ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన.**





**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాలను రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరీమ అగ్రవాల్ సోమవారం రోజున పరిశీలించారు. ఆయా కేంద్రాలలో కల్పించిన వసతులపై ఆరా తీసి, అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్, కౌంటింగ్ కు ప్రతిష్ట భద్రత ఏర్పాటు చేయాలని, ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు . పాఠశాలలో మధ్యాహ్న భోజనం, వసతుల తీరును అడిగి తెలుసుకున్నారు. వేములవాడ అర్బన్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. కేంద్రంలో కల్పించిన సౌకర్యాలు, ఏర్పాట్లపై సంబంధిత అధికారులను అడిగి ఇన్చార్జి కలెక్టర్ తెలుసుకున్నారు.
ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.
ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన.
వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్ పరిశీలించారు. ధాన్యం నిలువలు పరిశీలించి, సేకరణ, తరలింపు గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ట్యాబ్ ఎంట్రీ, తదితర అంశాలపై ఆరా తీశారు. పరిశీలనలో వేములవాడ ఆర్డీవో రాధాబాయి, వేములవాడ అర్బన్ తహసిల్దార్ విజయప్రకాశ్రావు, ఎంపీడీవోలు శ్రీనివాస్, కీర్తన తదితరులు పాల్గొన్నారు.




# చికెన్ ముక్క గొంతులో ఇరుక్కుని ఆటో డ్రైవర్ మృతి

రాజన్న సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట మండలం విషాదం చోటు చేసుకుంది. గొల్లపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పాటి సురేందర్ (42) ఆదివారం ఇంట్లో చికెన్‌తో అన్నం తింటుండగా.. చికెన్ ముక్క గొంతులో ఇరుక్కుపోయింది. ఊపిరాడక అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనతో అతని కుటుంబం విషాదంలో మునిగింది. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# డబ్బు, మద్యానికి ఆశపడి పల్లెలు ఆగం చేసుకోవద్దు

**అభివృద్ధి సంక్షేమానికే పట్టం కట్టండి**
**-మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉంది.**
**-అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలి..**
**-గ్రామం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులని గెలిపించాలి...**
**మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**



**మెదక్ ప్రజాబలం ప్రతినిధి:** పాపన్నపేట డబ్బు, మద్యానికి ఆశపడి పల్లెలు ఆగం చేసుకోవద్దని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు కోరారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేయాలని గ్రామ అభివృద్ధి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఓటు వేయాలని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా
సోమవారం పాపన్నపేట మండల పరిధిలోని గాందారి పల్లి, జయపురం, అన్నారం, అబ్లపూర్, ఆరెపల్లి, కుర్తివాడ, మిన్ పూర్, రాం తీర్థం, లింగాయి పల్లి, చికోడ్, కొంపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని మెదక్ ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలన్నా, గ్రామ సమస్యలు పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఇంకా మూడేండ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, ఎమ్మెల్యే గా నేను ఉంటానని గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే, ప్రభుత్వం దగ్గరకు, ఎమ్మెల్యే దగ్గరకు రాలేదని, గ్రామంలో ఏ రకమైన అభివృద్ధి పనులు చేసేందుకు అవకాశం ఉండదన్నారు.కావున గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధిని పార్టీల అభ్యర్థులు ఇచ్చే మద్యం, డబ్బులకు ఆశ పడి, వాళ్ళు చెప్పే మాయ మాటలు నమ్మి వారికీ ఓటు వేస్తే గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి ఆగిపోతుందని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని కోరారు. ఇతర గార తెలిపారు. ఈ ఎన్నికలు గ్రామ అభివృద్ధికి సంబందించిన ఎన్నికలని మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందని కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.తెలంగాణ ను సీఎం రేవంత్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. 25 లక్షల మంది రైతులకు రూ 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం, 9రోజుల్లో 9వేల కోట్లు రైతులకు పెట్టుబడి సాయం అందించడం ఒక చరిత్ర అని కొనియాడారు. సన్నాలకు రూ 500 బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు రావాలన్నా, సిసి రోడ్లు నిర్మాణం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



ఈ కార్యక్రమాలలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్ ఆయా గ్రామాల సర్పంచ్, వార్డు అభ్యర్థులు, మండల నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థి ఆత్మహత్య చెట్టుకు ఉరివేసుకొని బాలవమరణం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 08 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** రాయకోడు మండల కేంద్రంలో విషాదం చోటు చేసుకుంది, మండల పరిధిలోని పిప్పాడుపల్లి, గ్రామపంచాయతీ, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి, రాజు( 35) అదే మండల పరిధిలో ఉన్న, శంషాద్దీన్ పూర్, గ్రామ శివారులో ఈరోజు ఉదయం చెట్టుకు ఉరి వేసుకొని, ఆత్మహత్య చేసుకున్నాడు, శంషాద్దీన్ పూర్, గ్రామ శివారులో ఉన్న ఫామ్ హౌస్ వద్ద, తోటి స్వాములతో సన్నిధానంలో ఉన్న, సర్పంచ్ అభ్యర్థి రాజు, అనే స్వామి, రోజు మాదిరిగానే సోమవారం ఉదయం లేచి, అదే ప్రాంతంలో రాజు స్వామి, టవాలతో చెట్టుకు ఉరివేసుకొని, ఆత్మహత్య చేసుకోవడం, సంచలనంగా మారింది, మృతుడు స్వామికి, భార్య ఇద్దరు కూతుళ్లు ఉన్నారు

# వంజంగికి పోటెత్తిన పర్యాటకులు



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడే రు సమీపంలోని వంజంగి మేఘాల కొండకు పర్యాటకులు పోటెత్తారు. మంచు దుప్పటి కప్పి ఉన్న ఈ ప్రాంతంలో ఉదయించే సూర్యుడిని చూసేందుకు పర్యాటకులు భారీగా తరలివచ్చారు. తెల్లవారుజామున మూడు గంటల నుంచే అటవీ ప్రాం తంలో నడుచుకుంటూ ఆపసోపా లు పడుతూ పైకి వచ్చారు. అయితే మేఘాల కొండపైన వాతావరణాన్ని ఆస్వాదించిన తర్వాత ఆ కష్టాన్ని మరచిపోయామని చెబుతున్నారు. అయితే కొండపైకి వచ్చే మార్గంలో రోడ్డు వేస్తే బాగుంటుందని పర్యా టకులు చెబుతున్నారు.

# పట్లూరు గ్రామంలో ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్అభ్యర్థి బానోత్ సునీల్ కుమార్.




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 8(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి/పట్లూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్అభ్యర్థి బోనోత్ సునీల్ కిఅపూర్వ స్వాగతం పలుకుతున్న స్వాగతిస్తున్న గ్రామ ప్రజలు. తొమ్మిదిన్నర సంవత్సరాలు కెసిఆర్ చేసిన అభివృద్ధి ఇచ్చిన సంక్షమకార్యక్రమాలే బానోత్ సునీల్ విజయ సోపానలు అదేవిదంగా గత సర్పంచ్ దేవరదేశ్ ఇందిర అశోక్ ఆధ్వర్యంలోపట్లూరు గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు సునీల్ విజయానికి గట్టి పునాధలు కాబోతున్నాయి. బోనోత్ సునీల్ ని గెలిపించడానికి అన్ని వర్గాల వారు మమేకమై గెలిపించే బాధ్యత మనది గ్రామానికి సేవ చేసే బాధ్యత నాది అని సునీల్ గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు

# అంబడిపూడి రాజ్యలక్ష్మి కి నివాళులర్పించిన మల్లి బాబుయాదవ్




**ఇల్లందు ప్రతినిధి డిసెంబర్08(ప్రజాబలం)** కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన దివంగత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబడిపూడి రంగయ్య గారి సతీమణి అంబడిపూడి రాజ్యలక్ష్మి గారు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. సోమవారం నాడు జరిగిన వారి దశ దిన కర్మ కార్యక్రమాలకు మాజీ జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని రాజ్యలక్ష్మి గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రంగయ్య గారు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తుకు చేసుకుని, వారి సహ ధర్మచారిణి గా కుటుంబ బాధ్యతలు నిర్వర్తించి స్వర్గస్తులయ్యారని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుమారుడు సుధాకర్ రావు మరియువారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధనియాకుల హనుమంతరావు బానోతు నరసింహ నాయక్, గుంటుపల్లి శోభన్ బాబు, పసుమర్తి రామచంద్రయ్య, మాగం వెంకటేశ్వర్లు, మల్లెల అనంత రాములు, శబరి నాథ్, బత్తుల ఉపేందర్, పల్లె వెంకటనారాయణ, షేక్ ఫతే మహమ్మద్, కొమ్మినేని శ్రీనివాసరావు, ధనియాకుల మాధవరావు, చంద్రశేఖర్, కటకం శ్రీనివాసరావు అంబడిపూడి పకీరయ్య,జక్కంపూడి వెంకటేశ్వర్లు చల్ల మల్లయ్య, ధరావత్ లాలు, పల్లె వెంకట్రా ములు, పల్లె నాగేశ్వరరావు, పల్లంకొండ బ్రహ్మం, జాటోత్ రామా నాయక్, అంబడిపూడి వెంకన్న, మరియు తదితరులు పాల్గొన్నారు

# జోరు అందుకున్న ఎన్నికల ప్రచారం గెలుపు దిశగా హస్తం పార్టీ అభ్యర్థి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 08 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** పుల్కల్ మండల పరిధిలోని ఎస్,ఇటిక్యాల, గ్రామ పంచాయతీకి సర్పంచ్ అభ్యర్థి బరిలో ఇద్దరు ఉన్నారు, ఒకరు బీఆర్ఎస్ పార్టీ నుంచి, మరొకరు కాంగ్రెస్ పార్టీ నుంచి, ఇరు వర్గాలకు గుర్తులు వచ్చిన సందర్భంగా, గ్రామంలో హెూరాహెూరీగా ప్రచారం కొనసాగుతుంది, గ్రామంలోని పెద్దలు, యువకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, అంతా కలిసి కాంగ్రెస్ పార్టీ తరపున, కలాలి స్వప్న సురేందర్ గౌడ్,ను ఎలాగైనా గెలిపించుకోవాలని పట్టుదలతో, భారీ




సంఖ్యలో వెళ్లి నామినేషన్ వేసి వచ్చారు, అదే ఊపులో గ్రామ పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కలాలి స్వప్న సురేందర్ గౌడ్,తో , గ్రామంలో జోరుగా ప్రచారం చేస్తున్నారు, గ్రామంలోని ప్రజలు కూడా, ఇతని వ్యక్తిత్వం మంచితనం, ఏ సమస్య ఉన్నా పరిష్కరించే సహృదయం కలిగిన వ్యక్తిగా, గ్రామంలో ఇతనికి మంచి పేరు ఉండడం వల్ల, పైగా సర్పంచ్ అభ్యర్థి కలాలి స్వప్న సురేందర్ గౌడ్ కు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, శ్రీ దామోదర్ రాజనర్సింహ ,అండదండలు ఉన్నాయి, కాబట్టి అధికార పార్టీ అభ్యర్థి కావడంతో గ్రామంలోని ప్రజలు ఈ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వైపు, ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు

# సింగరేణి ఫారెస్ట్రీ కాంట్రాక్టర్ అసోషియేషన్ సమావేశం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ డిసెంబర్ 8** సింగరేణి వ్యాప్తంగా ఫారెస్ట్రీ పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్లు ఎదురుకుంటున్న అనేక సమస్యల పరిస్కారం కొరకు అన్ని ఏరియా ఫారెస్ట్రీ కాంట్రాక్టర్లు ఏకమై సింగరేణి ఫారెస్ట్రీ కాంట్రాక్టర్ అసోసియేషన్ (రిజి. నం 762/2025) ఏర్పాటు చేసుకొని యూనియన్ గౌరవ అధ్యక్షులుగా శాసనసభ్యులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాక్కాన్ సింగ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మందమర్రి లో ఫారెస్ట్రీ కాంట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు లోకల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసి ప్రధాన సమస్య లపై చర్చించుకున్నారు. సింగరేణి వ్యాప్తంగా సివిల్ డిపార్ట్మెంట్ మాదిరిగా ఫారెస్ట్రీ డిపార్ట్మెంట్ కు కూడా కాంట్రాక్టర్ కు క్లాస్ వైజ్ రిజిస్ట్రేషన్ యాజమాన్యం ఏర్పాటు చెయ్యాలి. నర్సరీ టెండర్లు పాత పద్దతిలో పిలవాలి. %వాదీ% ప్లాంటేషన్ లలో సర్వైవల్ ఇవ్వడం సాధ్యం కాదు, కావున %వాదీ% ప్లాంటేషన్ లో సర్వైవల్ విధానాన్ని తీసివేయాలి. ట్రెంచ్ లేని బ్లాక్ ప్లాంటేషన్స్ కు కూడ సర్వైవల్ విధానాని తీసివేయాలి.

%ఖీూ=% రేట్ లను మార్కెట్ రేట్ల కు అనుగుణంగా సవరించాలి.

యాజమాన్యం తక్షణమే ఫారెస్ట్రీ కాంట్రాక్టర్ సంఘంతో చర్చలు జరిపి ప్రధాన సమస్యలు పరిష్కరించాలని ప్రధాన కార్యదర్శి సాధినేని సదానందం డిమాండ్ చేసినారు. ఈ సమావేశానికి ఉపాధ్యక్షులు అన్నం రమేష్, చీఫ్ ఆర్గనైజర్ సెక్రటరీ షేక్ జాన్ ఖాన్, సెక్రటరీలు ఎం. సుధాకర్, ఎం.శ్రీనివాస్, వి. రమేష్ రావు తదితర సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన రుద్రవరం ఏకగ్రీవ వార్డు సభ్యులు, పలువురు నాయకులు. కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన పలువురు నాయకులు, ఇటీవల ఏకగ్రీవమైన వార్డు సభ్యులు మహేష్, సంపత్ లు సుమారు 25 మందితో కలిసి సోమవారం రోజున వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారు.

ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు కేటాయించిన గుర్తులపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

తనకు చెయ్యి తిరిగిన వారిని గెలిపిస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. రుద్రవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెల్పే లక్ష్యంగా పనిచేస్తున్నామని నాయకులు తెలిపారు.

# గుండెపోటుతో మృతి చెందిన సర్పంచ్ అభ్యర్థి మురళి కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** సోమవారం రోజున వేములవాడ అర్బన్ మండలం చింతల్టన గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చర్ల మురళి ఇటీవల గుండపోటుకు గురై ఆకస్మాత్తుగా మృతి చెందారు. వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, వేములవాడ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు నిమ్మిశెట్టి విజయ్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, పోతూ అనిల్ కుమార్, సత్తిరెడ్డి, రాధా కిషన్ రావు, నాయకుల హరికృష?, ప్రమోద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ బద్ది పోచమ్మ ఆలయం రాజ గోపుర నిర్మాణానికి మార్కింగ్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** సోమవారం రోజున దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ బద్దిపోచమ్మ ఆలయ అభివృద్ధిలో భాగంగా రాజ గోపురాల మార్కింగ్ పనులను నిర్వహించడం జరిగింది. ఈ పనుల కోసం దేవాదాయ ధర్మాదాయ శాఖ, హైదరాబాద్ ప్రధాన కార్యాలయం నుండి ప్రత్యేక బృందం వేములవాడకు చేరుకుంది.

ఈ కార్యక్రమంలో స్థపతి వల్లి నాయగం, ఈ ఈ, ఎస్ ఈ దుర్గాప్రసాద్, రాజన్న ఆలయ ఈవో రమాదేవి పాల్గొన్నారు.



ఈ కార్యక్రమంలో ఈ ఈ రాజేష్, డి ఈ రఘునందన్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.


శ్రీపతి పోచమ్మ ఆలయ అభివృద్ధిలో భాగంగా రాజా గోపుర నిర్మాణానికి సంబంధించిన మార్కింగ్, నిర్మాణ పద్ధతులు, విస్తీర?ం, శిల్పకళా ప్రమాణాల పరిశీలన వంటి అంశాలను అధికారులకు సమీక్షించారు.

# గోషామహల్ నియోజకవర్గంలో ఓట్ చోర్ గద్ది చోడ్ కార్యక్రమం














**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**గోషామహల్ నియోజకవర్గంలో ఓట్ చోర్ గద్ది చోడ్ కార్యక్రమంలో భాగంగా అన్ని మున్సిపల్ డివిజన్లలలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు రోహిత్ ముదిరాజ్ ఎఐసీసీ ఓబీసీ నాయకులు నిర్మల్ కూమార్ యాదవ్ పీసీసీ నాయకులు బండా అశోక్ ,సంజయ్ యాదవ్ ,ఖైరతాబాద్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు ఇఫ్తాకార్ ,గన్‌ఫౌండరీ మాజీ కార్పోరేటర్ మమతా గుప్తా, సంతోష్ గుప్తా,ప్రకాష్ రెడ్డి, మహమ్మద్ జహంగీర్ ,మహమ్మద్ గౌస్ ,అమీర్ ,నవాబ్ ,ఫసీ,ఉజయిర్,చంద్రమోహన్ యాదవ్,ఆర్ఎ.వినోద్‌కూమార్ ,రోజీ

## లెజెండ్రీ పురస్కార గ్రహీతలు జాడ క్రాంతి కుమార్, మహమ్మద్ ఖాసీం ఢీల్లి వేదికగా అవార్డుల ప్రదానోత్సవం




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ డిసెంబర్ 8** అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సంస్క ృతి, సాహిత్యం తో పాటు దేశ సంస్క ృతి, సంప్రదాయాలను మరింత ప్రపంచ వ్యాప్తం చేయడం తోపాటు తెలుగు ప్రజలతో పాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల ప్రతిభ గల వ్యక్తుల ప్రతిభాపాటవాలను ప్రపంచవ్యాప్తంగా వెలుగులోకి తీసుకురావడం కోసం తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ నిరంతరం క ృషి చేస్తుందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మాచవరం గౌరీ శంకర్ తెలిపారు. అంతర్జాతీయ సేవా సంస్థ తెలుగు సంస్క ృతి సాహితి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం దేశ రాజధాని న్యూఢిల్లీ లోని రాష్ట్రీయ ఏక్తా సమితిలో భాగమైన ఎన్ఎం కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మందమర్రి పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టులు జాడ క్రాంతి కుమార్, మహమ్మద్ ఖాసీం లను లెజెండ్రీ పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మాచవరం గౌరీశంకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఢిల్లీ కి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చిర్రావూరి ఓంకారా చారి, అసిస్టెంట్ ప్రొఫెసర్ మోహినీ కిషోర్, న్యూఢిల్లీ చెందిన ఐసిఎస్ఎస్ఆర్ డైరెక్టర్ శరవూ డాక్టర్ నాగరాజా చారీ, రాష్ట్రంలోని మంచిర్యాలకు చెందిన డాక్టర్ బొడ్డు వైష?వి

లు హాజరై, అవార్డు గ్రహీతలకు, పురస్కారాలు ప్రధానం చేశారు. ఈసందర్భంగా వివిధ రంగాలకు చెందిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కరా?టక, ఒరిస్సా, ఢిల్లీ తదితర రాష్ట్రాలకు చెందిన వారిని వివిధ పురస్కారాలతో ఘనంగా సత్కరించి, శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ విభాగంలో మంచిర్యాల జిల్లాకు చెందిన జర్నలిస్టులు జాడ క్రాంతి కుమార్, మహమ్మద్ ఖాసీం లను లెజంఢ్రి పురస్కారాలతో సత్కరించారు. విద్యారంగానికి సంబంధించి ఉన్నత విద్యను అభ్యసించిన డాక్టర్ బొడ్డు వైష?వి ని ఐకానిక్ పురస్కారంతో ఘనంగా సత్కరించి, జ్ఞాపకాలు అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు, అవార్డు గ్రహీతలు, పలువురు వక్తులు మాట్లాడుతూ, తెలుగు సంస్క ృతి సాహితీ సేవా ట్రస్ట్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను కొనియాడుతూ, వారి క ృషిని అభినందించారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## తుమ్మలపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మన్నే పాండు




**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 8 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం తుమ్మలపల్లి గ్రామం లో గ్రామపంచాయతీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మన్నే పాండు, గుర్తు కత్తెర, తుమ్మలపల్లి గ్రామ ప్రజలు అన్ని వర్గాల వారు మమేకమై కాంగ్రెస్ అభ్యర్థి నీ భారీ మెజార్టీతో గెలవాలని కాంగ్రెస్ పార్టీతోనే అభివ ృద్ధి సాధ్యమని తెలిపారు తుమ్మలపల్లి గ్రామంలో సిసి రోడ్లు 38 లక్షలతో అభివ ృద్ధి చేయడం జరిగింది మరియు అండర్ డ్రైనేజ్ 45 లక్షలతో అభివ ృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది ఇందిరమ్మ ఇల్లు తుమ్మలపల్లి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు అర్హులైన వారిని గుర్తించి వారికి19 ఇండ్లురావడం జరిగింది రేషన్ కార్డులు కూడా రావడం జరిగింది మరియు గ్రామ అభివ ృద్ధి కోసం గ్రామ సంక్షేమం కోసం ఇంకా అనేక అభివ ృద్ధి కార్యక్రమాలు అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం నుండి వచ్చిన నిధులన్నీ ప్రజల వద్దకు తీసుకువెళ్లి తుమ్మలపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో విద్య వైద్య ఆరోగ్యపరంగా అభివ ృద్ధి చేస్తానని నాపై తుమ్మలపల్లి గ్రామ ప్రజలు పెట్టిన బాధ్యతను తప్పకుండా నెరవేరుస్తానని గ్రామ ప్రజలకు ఎల్లవేళల తోడుగా ఉండి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని మన్నే పాండు కాంగ్రెస్ అభ్యర్థితెలిపారు అలాగే గ్రామ అభివ ృద్ధి చేసే బాధ్యత నాది భారీ ఎత్తున ఓట్లేసి గెలిపించే బాధ్యత మీది అని ప్రజలకు ధన్యవాదాలు తెలిపి కత్తెర, గుర్తుకు భారీ ఎత్తున ఓటేసి గెలిపించాలని తెలిపారు

## సర్పంచ్ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం కావాలి..



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ డిసెంబర్ 08** : పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి లక్షెట్టిపేట మండలం మిట్టపల్లి సర్పంచ్ అభ్యర్థి మచ్చ మహేష్, గుల్లకోట సర్పంచ్ అభ్యర్థి ఆవునూరి తిరుమల,సురారం సర్పంచ్ అభ్యర్థి చల్ల స్వామి,లక్ష్మీపూర్ సర్పంచ్ అభ్యర్థి సురమల్ల సౌజన్య, జెండా వెంకటాపూర్ సర్పంచ్ అభ్యర్థి కోన చంద్ర శేఖర్ మరియు తిమ్మపూర్ సర్పంచ్ అభ్యర్థి సంగ సరిత ను ఎన్నికల్లో గెలిపించాలని ఆయా గ్రామాలో ప్రచారం నిర్వహించడం జరిగుంది.గత రెండు సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివ ృద్ధికి ఒక్క రూపాయి కూడా కేటాయించని కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని అన్నారు.గ్రామాల అభివ ృద్ధి కోసం నిధులు అందిస్తున్న బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలు మరింత అభివ ృద్ధి చెందుతాయి అని అన్నారు.ఈ కార్యక్రమం మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బూచన్ పల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్అభ్యర్థి వెంకట్రాంరెడ్డి గెలుపు పక్క



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 8 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం, భూచన్ పల్లి గ్రామంలో గ్రామంలో గ్రామ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి బా రి మెజార్టీతో గెలుపు పక్క అని వికారాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ యు రవీందర్ తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివ ృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు వెనువెంటనే అమలు అవుతాయని కాంగ్రెస్ పార్టీ నుండి ఇప్పటివరకు సిసి రోడ్లు అభివ ృద్ధి కార్యక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి మరి ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వెంకటరామిరెడ్డి ఆయన గుర్తు కత్తెర మనమందరం మమేకమై భారీ ఎత్తున కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించాలని తెలిపారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఒకసారి నాకు అవకాశం కల్పించండి ఈ గ్రామాన్ని అన్ని రంగాల్లో విద్య వైద్యం ఆరోగ్యపరంగా ప్రతి విషయంలో ప్రజలకు తోడుగా ఉండి అన్ని కార్యక్రమాలు గ్రామానికి ప్రభుత్వం నుండి వచ్చేలా చూసి నా వంతు సహాయ సహకారాలు ప్రజలకు సేవ చేసే భాగ్యము మీరందరూ కల్పించాలని మీ అమూల్యమైనటువంటి ఓటు కత్తెర గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించేబాధ్యత మీది ,ఆపైన గ్రామ అభివ ృద్ధి చేసే బాధ్యత నాది ,అని వెంకటరామిరెడ్డి సభాముఖంగా తెలియపరుస్తూ అందరికీ ధన్యవాదాలు తెలిపారు

# మణికొండలో దోమల బెడద




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి** ది సిటిజన్స్ కౌన్సిల్ వారి ఆద్వర్యంలో ఆదివారం రోజున సాయంత్రం నెక్నంపూర్ చెవు వద్ద దోమలపై యుద్ధం ప్రకటించడం జరిగిన దరిమిలా మణికొండ నివాసితులు, స్థానిక ప్రజలు, పార్టీలకు అతీతముగా నాయకులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినదని ది సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలియ జేశారు కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రజల మేలుకోరి తగిన చర్యలు




చేపట్టాలని డిమాండ్ చేయడం జరిగినది.

# బాబా ఫక్రుద్దీన్ సాహేర్ వర్ధి వుర్సు









**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 8 డిసెంబర్ 2025**భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ మైనారిటీ నాయకుడు మొహమ్మద్ దస్తగిరి, నజీర్, జహంగీర్, మౌసిన్, జమీర్ కుటుంబ సభ్యుల ఆద్వర్యంలో పుప్పాలగూడ పెద్ద గుట్టలో ఆదివారం రోజున రాత్రి బాబా ఫక్రుద్దీన్ సాహేర్ వర్ధి వుర్సుకి బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లొల్ల కార్తీక్ రెడ్డి, ఏం.ఎల్.సి రహమత్ బేగ్ అతిథులుగా హాజరైన సందరమేుగా జహీర్, అజ్జు, మోబిన్ లతో పాటు స్థానిక మణికొండ మునిసిపాలిటీ బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, నాయకులు కుంబగళ్ళ ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, శ్రీశైలం, కందాడ ప్రవీణ్, సుమనళిని, మంద నరేష్ , ఎర్రోళ్ల నగేష్, శ్యామ్ సుందర్, శేఖర్, తిరుపతి, కుంభగళ్ల చిను, కరుణకర్, రఫీక్ తదితరులు హాజరైనారు. ఇట్టి వుర్సు కార్యక్రమంలో స్థానిక ప్రజానీకంతోపాటు మణికొండ, ఖాజాగుడ, ఇతర పరిసర ప్రాంతాల నుండి మూడు వేలకు పైగా హాజరై సహపంక్తి భోజనాలు స్వీకరించడం జరిగినదని, ఇట్టి ఉరుసు వేడుకలు సోమవారం రాత్రితో ముగియునని ఆహ్వానిత కుటుంబ సభ్యులు తెలియ జేసినారు.

## ఆశీర్వదించి గెలిపిస్తే అభివ ృద్ధి చేసి చూపిస్తా
## సర్పంచ్ అభ్యర్థి కోడెపాక పద్మ బాబు



**ప్రజాబలం ప్రతినిధి హన్మకొండ జిల్లా** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని సూదన్ పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే అభివ ృద్ధి చేసి చూపిస్తానని కోడేపాక పద్మ బాబు హామీ ఇచ్చారు.ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రియలలో భాగంగా సుదనపల్లి గ్రామం కు ఎస్సీ మహిళకు రిజర్వుడు కావడంతో సర్పంచ్ అభ్యర్థిగా తాను ఎన్నికల బరిలో ఉన్నాని అన్నారు.గ్రామ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా,అభివ ృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు.గ్రామానికి అవసరమైన మంచి పనులు చేసేందుకు క ృషి చేస్తానని,నిరంతరంగా అందుబాటులో ఉంటానని తెలిపారు.గ్రామంలో మంచి నీటి సమస్యతో పాటు అన్ని మౌళిక వసతులు కల్పిస్తానని పేర్కొన్నారు.గత పది ఏళ్ళగా తన భర్త బాబు పంచాయతీ వార్డు సభ్యులుగా పని చేసి,గ్రామాభివ ృద్ధికి కృషి చేశారని అన్నారు.తన భర్త అందించిన స్ఫూర్తితో ప్రస్తుతం సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని తెలిపారు.గ్రామ అభివ ృద్ధే లక్ష్యంగా పని చేసే,తనను గ్రామ ప్రజలు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలి
## మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం డిసెంబర్ 8:**జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (114) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు.

ఈ సందరరేగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఆన్ లైన్ లొ పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే క్లియర్ చేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా సిఎంఓ ప్రజావాణి పెండింగ్ కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆవిష్కరణ వ్యవస్థాపకత వేదిక:
## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025




**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం డిసెంబర్ 8:**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్, 2025 అనేది ఆవిష్కరణ, వ్యవస్థాపకత మరియు యువత సాధికారతను ప్రదర్శించే ఒక ప్రముఖ అంతర్జాతీయ వేదిక. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్, 2025 డిసెంబర్ 8 మరియు 9 తేదీలలో హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించబడుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. ఇది ప్రపంచ నాయకులు, పరిశ్రమ నిపుణులను నేపథ్య సెషన్‌లు, ఇంటరాక్టివ్ వర్క్‌షాప్‌లు, వివిధ విభాగాల నుండి స్టాల్స్, సాంస్క ృతిక కార్యక్రమాల ద్వారా ఒకచోట చేర్చి, జ్ఞానం మరియు పురోగతి కేంద్రంగా తెలంగాణ ఉంటుందని వివరించారు.

తదుపరి ప్లీనరీ సమావేశాలు 2025 డిసెంబర్ 10 నుండి 13 వరకు ఉదయం గం .10:30 నిమిషాల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు జరగనున్నాయని, ఇవి తెలంగాణ యువత ఆకాంక్షలను, వ్యవస్థాపకతను పెంపొందించడానికి, రాష్ట్ర విజన్ 2047ను ముందుకు తీసుకెళ్లడానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. తెలంగాణ విజన్ 2047కు మద్దతుగా విద్యార్థులు, ప్రజలు, కార్పొరేట్ సంస్థలు మరియు ప్రముఖుల భాగస్వామ్యాన్ని నిర్ధారించడానికి విభాగాలు, ఏజెన్సీల మధ్య ప్రభావవంతమైన సమన్వయం అవసరమన్నారు.

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్, 2025 లో భాగంగా ప్లీనరీ సమావేశాలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి ఈ నెల 10న ఘట్కేసర్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కాలేజీ నుండి 966 మంది, ఈ నెల 13న ఘట్కేసర్ వెంకటాపూర్ లోని అనురాగ్ యూనివర్సిటి (అగ్రికల్చకర్ బిఎస్సీ) నుండి 200 మంది, దూలపల్లిలోని మల్లారెడ్డి యూనివర్సిటి నుండి 200 మంది విద్యార్థులు హాజరు కానున్నారని కలెక్టర్ తెలిపారు.

## ఈ వి ఎం గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు
## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 08 :** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల ఈ వి ఎం గోదామును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందరరేగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ... ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పోలీసు సిబ్బంది సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు చేపట్టడంతో పాటు 24 గంటలు సి.సి. కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.భద్రత సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లిట్టెల్ కడల్స్ స్కూలు స్పోర్ట్స్ డే














**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి** 8 డిసెంబర్ 2025మణికొండ పరిధిలో పుప్పాలగూడ బాలాజీ నగర్ లో పేరుగాంచిన లిట్టెల్ కడల్స్ ఇంటర్నేషనల్ ప్రి స్కూల్ పిల్లల కోసం కోవిడ్ కాలంలో సైతం ఇంటరాక్టివ్ క్లాసులను ప్రవేశ పెట్టిన ఘనత ఇట్టి పాఠశాలదేనని స్కూల్ ప్రిన్సిపాల్ హర్షిత సక్సనా తెలియ పరచారు. ఇట్టి స్కూలు స్పోర్ట్స్ డే సందర్భముగా విద్యార్థిని విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సూర్య నమస్కారం, యోగ, సేవ్ వాటర్, రైతు పంటలు, రన్నింగ్, లెమన్ స్పూన్ వంటి సాంప్రదాయ బద్ధకముగా ఉండే మరెన్నో ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది, ఇట్టి పాఠశాల కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కిమ్స్ హాస్పిటల్స్ డాక్టర్ నితిన్ చావ్లా పాల్గొని విద్యార్థుల తల్లి తండ్రులు, ఉపాధ్యాయుల సమక్షములో స్కూల్ పిల్లలకు పలు బహుమతులు, మెడల్స్, సర్టిఫికెట్స్ తది తర ప్రోత్సాహకాలను అందచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసారనీ స్కూల్ ప్రిన్సిపాల్ హర్షిత సక్సనా తెలియ పరచారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసారనీ స్కూల్ ప్రిన్సిపాల్ హర్షిత సక్సనా తెలియ పరచారు.

## పెన్షనర్ల సమస్యలకు పరిష్కారం ఇంకా ఎప్పుడు?




**ఖమ్మం ప్రతినిధి డిసెంబర్ 8 (ప్రజాబలం)** ఖమ్మం ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల ఆర్థిక సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ వారిని తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్న ప్రభుత్వ వైఖరి సరికాదని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సుబ్బయ్య తాళ్లూరి వేణు అన్నారు. స్థానిక జిల్లా కార్యాలయంలో విజయ డయాగ్నస్టిక్ ఖమ్మం వారి ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని ప్రారంభిస్తూ వారు మాట్లాడారు. పెన్షనర్లకు ఉచిత ఆరోగ్య కార్డుల మంజూరి నీటి మీద రాతలు లాగా మారాయని. హైకోర్టు ఉత్తర్వులను కూడా అమలు చేయకుండా రిటైర్డ్ ఉద్యోగులకు న్యాయంగా రావలసిన ప్రయోజనాలను విడుదల చేయకపోవడం దురద ృష్టకరమన్నారు. ప్రభుత్వం అన్ని కార్యక్రమాలను కొనసాగిస్తూ కేవలం రిటైర్డ్ ఉద్యోగులను మాత్రమే ఈ రకంగా ఇబ్బందులకు గురి చేస్తున్నదని ముఖ్యమంత్రి ప్రకటించిన 700 కోట్లు అయినా ప్రతి నెల విడుదల చేసి పెన్షనర్లను ఆదుకోవాలని అన్నారు. అనంతరం ఖమ్మం నగరంలోని రోటరీ నగర్ గాంధీ చౌక్ కమాన్ బజార్ నెహ్రూ నగర్ యూనిట్ల బాధ్యులను ఈ సందర్భంగా జిల్లా శాఖ సత్కరించింది. పెన్షనర్ల జీవన ప్రమాణ పత్రాలను రెండు నెలల వరకు నిరంతరంగా కొనసాగించాలని నిర?యించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ పూర?చంద్రరావు పి సాంబశివరావు ఆర్ దుర్గాదేవి జిల్లా సహాయ కార్యదర్శి టి జనార్దన్ రావు ఆర్థిక కార్యదర్శి ఆర్ వెంకటనారాయణ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉపేందర్ రావు సుగుణ రాజేంద్రన్ పి జానయ్య రాష్ట్ర కౌన్సిలర్స్ సి బాబురావు వజ్ర శ్రీనివాస్ రావు కె రామ్ మోహన్ రావు వై కాజా మోయునిద్దీన్ తదితరులు పాల్గొన్నారు




## అభివ ృద్ధి కోసం 'బ్యాట్' గుర్తుకే ఓటు వేయండి!
## పులుసు మాధవిని గెలిపించండి: తండ సురేష్ పిలుపు






**డిసెంబర్ 08, మహబూబాబాద్ (ప్రజాబలం ప్రతినిధి)** మానుకోట, దంతాలపల్లి మండలం, కుమ్మరికుంట్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల బరిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శ్రీమతి పులుసు మాధవి గారికి మద్దతుగా గ్రామ యువకులు, ప్రముఖులు అయిన తండా సురేష్ గారు గ్రామ ప్రజలకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. గ్రామాభివ ృద్ధి, సమగ్ర ప్రగతిని కాంక్షించే ప్రతి ఒక్కరూ మాధవి గారి ఎన్నికల గుర్తు అయిన 'బ్యాట్' గుర్తుపై ఓటు వేసి, ఆమెను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కుమ్మరికుంట్ల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మాధవి గారు గ్రామ సేవకు, అభివ ృద్ధి లక్ష్యానికి కట్టుబడి ఉన్నారని సురేష్ గారు ఈ సందర్భంగా తెలియజేశారు. గ్రామ అభివ ృద్ధి, ప్రగతిని కోరుకునే వారంతా మాధవి గారి విజయం కోసం క ృషి చేయాలి. ఆమె నాయకత్వంలో కుమ్మరికుంట్లను అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అవకాశం దొరుకుతుంది, అని సురేష్ గారు చెప్పారు. సర్పంచ్‌గా ఎన్నికైతే శ్రీమతి పులుసు మాధవి గారు చేపట్టబోయే ప్రధాన అభివ ృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పనులను తండా సురేష్ గారు వివరించారు: శిథిలమైన రోడ్లకు మరమ్మతులు చేయడంతో పాటు, నాణ్యమైన నూతన రోడ్లను నిర్మించడం. ప్రతి వీధిలోనూ వీధి దీపాలు ఏర్పాటు చేసి, రాత్రిపూట భద్రత, వెలుగు ఉండేలా చూడటం. అర్హులైన వ ృద్ధులందరికీ పెన్షన్లు సకాలంలో అందేలా పారదర్శకమైన చర్యలు తీసుకోవడం. విద్య, పారిశుద్ధ్యం, సురక్షితమైన తాగునీరు వంటి కనీస సౌకర్యాలను మెరుగుపరచడం. ఈ అభివ ృద్ధి లక్ష్యాలతో ముందుకు వచ్చిన శ్రీమతి పులుసు మాధవి గారికి, ఆమె ఎన్నికల గుర్తు అయిన 'బ్యాట్' గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి, గ్రామ ప్రగతికి సహకరించాలని తండ సురేష్ గారు తమ ప్రకటనలో కుమ్మరికుంట్ల గ్రామ ప్రజలందరినీ కోరారు.

## జోగిపేటలో అయ్యప్ప స్వామి పడిపూజ



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 08 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:**జోగిపేటలో నిర్వహించిన అయ్యప్ప స్వామి,పడిపూజ కార్యక్రమంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. జోగిపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పట్లూరి శివశేఖర్, కుమారులు శివ అరుణ్, మరియు శివ కిరణ్, కన్నె స్వాములు అయ్యప్ప స్వామి పడిపూజను, శుభకార్యంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు డి.బి. నాగభూషణం, చాపల వెంకటేశం, రంగం పేట కుమార్, పిరగారి భీమేశ్, డాకూరి శ్రీనివాస్, డాకూరి అశోక్, నార్సింగ్ సాయిబాబా,తదితరులు పాల్గొని స్వామివారి దీవెనలు పొందారు....

## దామస్తపూర్,గ్రామ పంచాయతీ అభ్యర్థిగా ముసనీ చంద్రకళ అశోక్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 8 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం, దమసాపూర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ పెద్దలు బలపరిచినఅభ్యర్థి ముసనీ చంద్రకళ అశోక్ గుర్తు ఉంగరం, గ్రామంలోని ప్రజలు అన్ని వర్గాల వారు మమేకమై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉంగరం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మూసని చంద్రకళ అశోక్ తెలిపారు అధికారంలో ఉన్న అధికారంలో లేకపోయినా కాంగ్రెస్ పార్టీని వీడకుండా అనేక సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు అభివ ృద్ధి కార్యక్రమాలు మా వంతు సహాయ సహకారాలు గ్రామ అభివ ృద్ధికి ఎల్లవేళలా క ృషి చేస్తామని చంద్రకళ అశోక్ తెలిపారు ముఖ్యంగా ఒక్కసారి ఈ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భారీ ఎత్తున ఓటేసి గెలిపించండి ఈ గ్రామానికి విద్యా పరంగా వైద్య పరంగా ఆరోగ్యపరంగా అన్ని రంగాల్లో అభివ ృద్ధి వైపు గ్రామాన్ని కి క ృషి చేస్తామని ముసనీచంద్రకళ అశోక్ తెలిపారు మన గ్రామ అభివ ృద్ధి గురించి భారీ ఎత్తున ఓటేసి గెలిపించే బాధ్యత మీ అందరిదీ గ్రామ అభివ ృద్ధి చేసే బాధ్యత మాది అని చంద్రకళ అశోక్,తెలిపారు

# స్థానిక పోరులో ఏకగ్రీవం

## కాంగ్రెస్ సర్పంచ్ గా నలుగురు బిఆర్ఎస్ సర్పంచ్ గా ముగ్గురు




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 08 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** ఆందోల్ నియోజకవర్గంలో రెండవ విడతలో, ముగిసిన సర్పంచ్, వార్డ్ మెంబర్స్, నామినేషన్స్, విత్ డ్రా ప్రక్రియ శనివారంతో ముగిసింది, ఈ ప్రక్రియలో భాగంగా చౌటకూర్, మండలం సరాపల్లి, కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి, రామచంద్రారెడ్డి ఏకగ్రీవం, మూడు వార్డు మెంబర్స్ ఏకగ్రీవం, ఏడు వార్డులకు అభ్యర్థులు బరిలో ఉన్నారు, అందోల్, మండలం కొండారెడ్డి పల్లిలో,బిఆర్ఎస్ అభ్యర్థి, కేతావత్ హెూమ్ సింగ్ నాయక్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,పుల్కల్,మండలం లక్ష్మ సాగర్ తండా, బిఆర్ఎస్ అభ్యర్థి, ఉప్పరిలక్ష్మణ్,ఏకగ్రీవం,8,వార్డులు ఏకగ్రీవం అయ్యాయి, పుల్కల్, మండలం మిన్పూర్ తాండ, కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి, రామవతు శంకర్ ఏకగ్రీవం, అన్ని వార్డులకు ఏకగ్రీవమయ్యారు, పుల్కల్, మండలం రాయపాడు రాయపాడు, బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి, మ్యాతరి రాజు, ఏకగ్రీవం మూడు వార్డులు ఏకగ్రీవం, ఐదు, వార్డులకు ఎన్నిక జరగనుంది, వట్టిపల్లి, మండలం పలువట్ల, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి, న్యాల కంటి రాణి మైపాల్ రెడ్డి, ఏకగ్రీవం, 8,వార్డులు ఏకగ్రీవమయ్యాయి, రాయికోడు మండలం కుసునూరు కాంగ్రెస్ అభ్యర్థి, రాజశేఖర్ గౌడ్,ఏకగ్రీవం, బరిలో వార్డు సభ్యులు ఉన్నారని, వారికి ఎన్నికలు జరగనున్నాయని, ఆయా గ్రామపంచాయతీలో, ఎన్నికలు ముగిసే వరకు, ఎలక్షన్ కోడ్ అమలులో ఉంటుందని, ఎన్నికల అధికారులు వెల్లడించారు....

# గ్లోబల్ స్థాయిలో తెలంగాణకు మరింత గుర్తింపు...సత్యం శ్రీరంగం



**కూకట్పల్లి (ప్రజాబలం) డిసెంబర్ 08:** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 కార్యక్రమం రాష్ట్ర అభివ ృద్ధి దిశగా మరో చారిత్రాత్మక అడుగుగా నిలిచింది ,టీపీసీసీ అధికార ప్రతినిధి, నేరేడ్కో తెలంగాణ ఉపాధ్యక్షులు డా .సత్యం శ్రీరంగం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 కార్యక్రమం రాష్ట్ర అభివ ృద్ధి దిశగా మరో చారిత్రాత్మక అడుగుగా నిలిచింది. తెలంగాణ రైసింగ్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్లోబల్ సమ్మిట్ ప్రారంభించారు. ఈ సమ్మిట్‌కు మొత్తం 44 దేశాల నుండి 154 మంది అంతర్జాతీయ ప్రతినిధులు హాజరవడంతో తెలంగాణ గ్లోబల్ స్థాయిలో మరింత గుర్తింపు పొందుతోంది. ఈ సందరరేగా వ్యాపారవేత్త డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఈ మహత్తర అంతర్జాతీయ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం దక్కడం నాకు గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు అత్యంత శ్రద్ధగా, అత్యున్నత స్థాయి ప్రమాణాలతో నిర్వహించబడటం ప్రశంసనీయం. ఈ సమ్మిట్ తెలంగాణ భవిష్యత్ ప్రగతికి ఓ శక్తివంతమైన వేదికగా నిలుస్తుంది అని తెలిపారు. ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్‌లో జరుగుతున్న ఈ సమ్మిట్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇన్నోవేటర్లు, పెట్టుబడిదారులు, విధాన నిరే?తలు వ్యాపారవేత్తలను ఒకే వేదికపైకి తీసుకువస్తోంది అన్నారు. రాష్ట్రం ప్రకటించిన తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లక్ష్యాలను సాకారం చేయడానికి ఈ కార్యక్రమం కీలకమైన పాత్ర పోషించనుందని, ఈ సమ్మిట్ కు పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులతో పాటు సినీ ప్రముఖులు, వివిధ సంస్థల ప్రతినిధులు, తెలంగాణ నేరేడ్కో అధ్యక్షులు మేక విజయ్ సాయి, శ్రీధర్ రెడ్డి, చలపతి రావు, డా.సత్యం శ్రీరంగం, సునీల్ చంద్రారెడ్డి, క ృష? రెడ్డి, మోడీ బిల్డర్ అశోక్, తెలంగాణ నేరేడ్కో ఎగ్జిక్యూటివ్ కమిటీ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిజమైన పేదలకు ఇళ్లు మంజూరు చేయాలంటూ ఖదీర్ డిమాండ్

## ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు అర్జీలు అందజేత



మేడ్చల్ కలెక్టరేట్ ఆవరణలో మీడియా తో మాట్లాడుచున్న పేద ప్రజలు...

**మేడ్చల్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి,(డిసెంబర్, 08):** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి పేద ప్రజలు భారీగా హాజరయ్యారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల మంజూరుపై తమ వినతిపత్రాలు అందజేయడానికి మౌలాలి, అల్వాల్, దమ్మాయిగూడ, కప్రా ప్రాంతాల నుంచి ఎంఏ. ఖదీర్ నాయకత్వంలో అనేక కుటుంబాలు చేరుకున్నారు. తమ సమస్యలను వివరించిన వారు అర్జీలు జిల్లా అదనపు కలెక్టర్‌కు సమర్పించారు.

ప్రధానంగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల మంజూరు, పాత దరఖాస్తుల పరిశీలన, నిజమైన అర్హులకు న్యాయం వంటి అంశాలపై పెద్ద సంఖ్యలో వినతులు అందజేయడం జరిగింది.

ఈ ఈ సందర్భంగాఎంఏ. ఖదీర్ మాట్లాడుతూ,.. "ఇళ్లు లేని పేద ప్రజలు ఎన్నేళ్లుగానే డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం వెంటనే ఇళ్లు మంజూరు చేయాలి. నిజమైన పేదలకు న్యాయం జరగాలన్నదే మా విజ్ఞప్తి" అని ప్రభుత్వాన్ని కోరారు.

వినతిపత్రాలు అందజేసిన అనంతరం పేద ప్రజలు మీడియాతో మాట్లాడుతూ,.. "మేము ఎన్నేళ్లుగానే దరఖాస్తులు అందజేస్తున్నాం. అర్హులమే అయినా మాకు ఇప్పటికీ ఇల్లు రాలేదు. అయితే సొంత ఇళ్లు ఉన్న కొందరికే ఇళ్లు మంజూరవుతున్నాయి. మా పరిస్థితిపై ప్రభుత్వం విచారణ చేసి మాకు న్యాయం చేయాలి. మా పిల్లలకు ఒక సొంతిల్లు కోసం అడుగుతున్నాం అంతే" అని భావోద్వేగంతో తెలిపారు.

అలాగే వారు మరింతగా, "ప్రభుత్వ పథకాలు నిజమైన పేదలకు చేరేవిధంగా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలి. మా అర్జీలను ముందుకు తీసుకెళ్లిన ఎంఏ. ఖదీర్ గారికి ధన్యవాదాలు. ప్రభుత్వం త్వరితగతిన స్పందిస్తుందనే నమ్మకం ఉంది" అని పేర్కొన్నారు.

అర్జీలు సమర్పించిన వారిలో వీరన్న, ఎ. మార్కండేయ, రాజ్యలక్ష్మీ, వై. లక్ష్మీ, ఆర్. దీప, అక్తర్ బేగం, సాహెర ఖాదర్, వెంకమ్మ, మహేశ్వరీ, పూరి?మ, అలియా బేగం, భాగ్యలక్ష్మి, మానస, స్వప్న, హేమ, బేబీ హాస్య, సాహెబీ, పర్వాన, శమీమ్ బేగం, రేణుక, అర్చన, శహ్నాజ్ బేగం, శ్రీలత, ఖైసర్ సుల్తానా, తౌఫిక్ హుస్సేన్, ఎస్డీ, మసూద్, సాలెహ్, షేక్ శహ్నాజ్ బేగం, సనా బేగం, రుబీన బేగం, ఫాతీమ బేగం, నస్రీన్ బేగం, నసీన్ బేగం తదితరులు ఉన్నారు.

# సర్పంచ్ ఎన్నికలకు సందర్భంగా ప్రజలకు అవగాహన,పోలింగ్ కేంద్రాల సందర్శన డిసిపి భాస్కర్







**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ డిసెంబర్ 08** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మండలంలోని జెండా వెంకటాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల సందరరేగా లక్షెట్టిపేట పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా డీసీపీ భాస్కర్ ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ...ఈ గ్రామం లో పలువురు ఇబ్బంది చేసిన వారిని అల్లారలకు పలుపడే వారిని బైండ్ ఓవర్ చేయడం జరుగుతుందని డీసిపి అన్నారు.ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగలా జరగాలని, ప్రతి ఓటు మన గ్రామానికి ఎంతో బలమని డీసీపీ భాస్కర్ అన్నారు.అక్రమాలకూ, డబ్బు లేదా మద్యం ప్రలోభాలకు లోనుకాకుండా ప్రతి ఓటరు బాధ్యతతో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన ప్రజలను కోరారు.స్వచ్ఛమైన, న్యాయబద్ధమైన ఎన్నికలతో మంచి నాయకత్వం ఏర్పడతుందని అన్నారు.అలాగే గ్రామస్థులు ఎన్నికల సమయంలో శాంతి భద్రతా నియమాలను పాటించాలని, అధికారులు,పోలీసులు అందరూ ప్రజల సహకారంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా క ృషి చేస్తారని చెప్పారు. ఈకార్యక్రమంలో ఏసీపీ ప్రకాష్ ఎన్నికల,సీఐ రమణ మూర్తి,ఎస్సై గొపతి సురేష్ మరియు పోలీస్ సిబ్బంది అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు,మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# టిజిపిఏ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఉప్పులేటి నరేష్




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ డిసెంబర్ 8** తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టి.జి.పి.ఏ ) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా మందమర్రి పట్టణానికి చెందిన ఉప్పులేటి నరేష్ ను నియమిస్తూ సోమవారం నియామక ఉత్తర్వులను టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె పవన్ కుమార్ జారీ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ గురుకులాల విద్యార్థుల సంక్షేమం కోసం విశేష క ృషి చేస్తున్న ఉప్పులేటి నరేష్ ను రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందరరేగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులైన ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ పేద వర్గాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్య కోసం, సౌకర్యాల కల్పన కోసం క ృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకంతో నాకు రాష్ట్ర కమిటీలో ఆర్గనైజింగ్ సెక్రటరీగా అవకాశం కల్పించిన టి జి పి ఎ ఫౌండర్ లు మోత్కూరి యాదయ్య, అంబాల ప్రభాకర్, రాష్ట్ర అధ్యక్షులు గుడిసె పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శి వర్కాల విజయకుమారి కి జై భీములు తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## 0

పల్నాడు నరసరావుపేట ఆర్టీసీ డిపోలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు జరిగాయి. డిపో కార్గోలో అనధికారికంగా తరలిస్తున్న 60 బాక్స్ ల పురుగు మందులు పట్టివేసారు. మిర్యాలగూడ నుండి ఆర్టీసీ కార్గోలో నరసరావుపేటకి పురుగు మందులువచ్చాయి. నరసరావుపేట ఆర్టీసీ డిపో కార్గోలో ఉండగా వలపన్ని పట్టుకున్నారు.

పురుగు మందులకు సంభందించి సరైన పత్రాలు ఉంటే వెనక్కి ఇచ్చేస్తామనిఅధికారులు అంటున్నారు. పురుగు మందులు అక్రమ రవాణాకు కొందరు కార్గో సిబ్బంది సహకరిస్తున్నట్లు ఆరోపణలు వచ్చిన నేపధ్యంలో ఈ తనిఖీలు జరిగాయి.



న్యూఢిల్లీ :సోమవారంనాడు 'వందే మాతరం' లోక్‌సభ లో చర్చకు రెండు కారణాలు.
బెంగాల్ లో ఎన్నికలు వస్తున్నాయి. మన ప్రధాని తన పాత్రను ఈ విధంగా పోషించాలని కోరుకుంటున్నారు
స్వతంత్రం కోసం పోరాడిన, దేశం కోసం త్యాగాలు చేసిన, వారిపై కొత్త ఆరోపణలు మోపే అవకాశం ఈ ప్రభుత్వం కోరుకుంటుంది
మోడీ ప్రభుత్వం ప్రజలకు అవసరమైన సమస్యల నుండి దేశం ద ృష్టిని మరల్చాలని అనుకుంటుంది.
లోక్ సభ లో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ఎంపీ శ్రీమతి. ప్రియాంకా గాంధీ

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com